కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 22, జులై 2026 16 పేజీలు



16వ పేజీలో...

జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు....

సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలి...

కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

జాతీయ రహదారుల పై ప్రమాదాల నివార ణకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శ కాలను తూచా తప్పకుండా పాటించేందుకు రవాణా, పోలీస్, నేషనల్ హైవే అధికారులు సమన్వ యంతో తగిన చర్యలు తీసుకోవాలని



2 లో..

రాబోయేది తెలంగాణలో..

కెసిఆర్ ప్రభుత్వమే

కార్యకర్తలు మనోధైర్యంగా ఉండండి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

చొప్పదండి,ప్రభాతవార్త

తెలంగాణలో మళ్ళీ రాబోయేది కెసిఆర్ నేతృత్వం లోని బి ఆర్ ఎస్ ప్రభుత్వమే నని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం లక్షెట్టిపేట పర్యటనలో భాగంగా చొప్పదండి నియోజకవర్గం కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో రాష్ట్ర రహదారిపై జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు కేటీఆర్ ను కలిసేందుకు ఆపడంతో వెంటనే తన కాన్వాయ్ ని ఆపి దిగి రోడ్డుపైకి వచ్చారు. ఏనుగు రవీందర్ రెడ్డి కేటీఆర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యకర్తలంతా కేటీఆర్ ను షాలు వాలతో పోటీపడి సత్కరిస్తుండగా అందరికీ సన్మానించేందుకు అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కార్యకర్తలంతా మనోధైర్యంతో ముందడుగు వేయాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని, కెసిఆర్ పథకాలను, పరిపాలనను ప్రజలకు గుర్తుచేయాలని కోరారు. తప్పకుండా మళ్లీ తెలంగాణలో భారీ మెజార్టీతో అత్యధిక స్థానాలను కెసిఆర్ నాయకత్వంలో సాధించుకుంటామని,



ఓపెన్ స్పేస్‌లో చెత్త..

కుక్కల కేంద్రం..!

పార్కు కోసం కేటాయించిన స్థలంలో డంపింగ్ యార్డు..

డాగ్ బర్త్ కంట్రోల్ సెంటర్‌తో కాలనీవాసుల ఇక్కట్లు..

ప్రజారోగ్యాన్ని గాలికొదిలిన మున్సిపల్ యంత్రాంగం..

వెంటనే తరలించాలని స్థానికుల డిమాండ్

ప్రభాతవార్త, మెట్‌పల్లి డివిజన్ : ప్రజల సౌకర్యాల కోసం కేటాయించిన ఓపెన్ స్పేస్‌ను మున్సిపల్ అధికారులు చెత్త నిల్వ కేంద్రంగా, వీధి కుక్కల శస్త్రచికిత్సల కేంద్రంగా మార్చడంపై మెట్‌పల్లి పట్టణంలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లేఅవుట్ అనుమతుల సమయంలో ప్రజోపయోగం కోసం కేటాయించిన స్థలంలో పార్కు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం అక్కడ డాగ్ బర్త్ కంట్రోల్ సెంటర్, డంపింగ్ యార్డు కొనసాగుతుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 823లో 1985లో 71 ప్లాట్లతో లేఅవుట్‌ను అభివృద్ధి చేశారు. గ్రామపంచాయతీ నిబంధనలకు అనుగుణంగా అప్పట్లో అనుమతులు పొందిన ఈ లేఅవుట్‌లో రహదారుల కోసం 4,403.55 గజాల స్థలాన్ని, ప్రజల అవసరాల కోసం 929 చదరపు గజాల స్థలాన్ని ఓపెన్ స్పేస్‌గా కేటాయించారు. ప్లాట్ నంబర్లు 46, 47, 48, 49ల పరిధిలోని ఈ స్థలం కాలనీవాసుల వినియోగం కోసం ప్రత్యేకంగా కేటాయించ బడింది. అయితే గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత ఈ స్థలాన్ని అభివృద్ధి చేయడంలో మున్సిపల్ అధికారులు నిరక్ష్యంగా వ్యవహరిం చారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పిల్లలు ఆడుకునేందుకు పార్కు, వృద్ధులు, మహిళలు వినియోగించుకునే ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేయాల్సిన స్థలంలో వీధి కుక్కలకు శస్త్రచికిత్సలు నిర్వహించే యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను ఇక్కడే నిల్వ చేస్తున్నారు.

సఫాయి అప్నా... భీమారీ భగావో

పోస్టర్ ఆవిష్కరించిన మేయర్, కమీషనర్



16వ పేజీలో...

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

వర్షాకాలం సీజనల్, అంటువ్యాధుల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సఫాయి అప్నా...

భీమారీ భగావో ప్రత్యేక కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పారిశుధ్య, ఎన్విరాన్మెంటల్ అధికారులతో కలిసి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ను ప్రారంభం చేసి నగర



2 లో..

ఎల్‌నినో ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి

-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ ఐడిఓసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం గణనియంగా తగ్గే అవకాశం ఉదని, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ,





దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నుంచి జిల్లాలను ఎలా గట్టెక్కించాలి, రైతులకు ఎలాంటి భరోసా కల్పించాలి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. వర్షాభావ పరిస్థితులపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి, రాష్ట్రానికి అందాల్సిన సహాయం, కేంద్రం నుంచి పొందాల్సిన మద్దతుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.

నా తెలంగాణ కోటి రతనాల వీణ..

-నేడు దాశరథి

కృష్ణమాచార్యుల జయంతి

చిన్నగూడూరు,జూలై 21,ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజల కన్నీరు అగ్నిధారగా మలచి నిజాం పాలన మీదకు ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి తెలుగు మాట వినిపిస్తేనే ఒంటిపై తేళ్లు పాకినట్లు విహరించిన నాటి నిజాంను ముక్కుసూటిగా 'ఓ నిజాం పిశాచమా' అన్ని దిక్కరించి 'ముసలి నక్కకు రాచరికంబు దక్కునే' అని ఎదురించిన కవికి ఎన్ని గుండెలుండాలి.. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ చాటిన ప్రజాకవి దాశరథి జయంతి నేడు. అలాంటి తెలంగాణ యెధుడు ప్రముఖ కవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు పుట్టిన గడ్డ చిన్నగూడూరు దాశరథిని సజీవంగా కాకుండా తన విగ్రహాన్ని గ్రామస్థులు 30నవంబర్2008న తెలంగాణ యుద్ధనౌక గద్దర్ చేతుల మీదుగా దాశరథి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు.

-దాశరథి జీవిత విశేషాలు:

దాశరథి కృష్ణమాచార్యులు 22జూలై1925న మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు గ్రామంలో జన్మించారు. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషన్, భోపాల్‌లో ఇంటర్మీడియెట్, ఉస్మానియా



విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఏ చదివాడు. చిన్నతనంలోనే పద్యం అల్లడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ భావాలకు ఆకర్షితుడై పార్టీలో చేరారు. ఆ పార్టీ వైఖరి నచ్చక పార్టీ నుండి బయటకు వచ్చి హైద్రాబాద్ సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయునిగా, పంచాయతీ ఇన్‌స్పెక్టర్‌గా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశారు. సాహిత్యంలో దాశరథి కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు వ్రాశారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమి బహుమతులు గెల్చుకున్నారు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్లను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేరుతో అనువదించాడు.

-నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం:

నిజాం పాలనలో రకరకాల హింసలను అనుభవిస్తున్న తెలంగాణను ఊసి చలించిపోయి పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం దాశరథి పీడిత ప్రజల గొంతుకగా మారి నినదించాడు. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాద్‌లోని ఇందూరు కోటలో ఆయనతో పాటు మరో 150మందిని ఖైదు చేసి అందులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నారు. పళ్లు తోముకోవడానికి బొగ్గు ఇవ్వగా దాంతో గొడలపై పద్యాలు వ్రాసి శిక్ష అనుభవించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977నుండి 1983వరకు పనిచేశారు. 1987నవంబర్ 5న ఉదయం కాలకృత్యాలకు వెళ్లి దాశరథి అక్కడే పడిపోయి శాశ్వతంగా కన్నుమూశాడు.

-చిన్నగూడూరు మండలానికి దాశరథి నామకరణం చేయాలి:

ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్యులు జన్మించిన చిన్నగూడూరు మండలానికి దాశరథి మండలంగా నామకరణం చేయాలని ప్రజలు, కళాకారులు, అభ్యుదయ వాదులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

చిన్నగూడూరు,జూలై 21,ప్రభాతవార్త:

మండలంలో ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం, రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు మంగళవారం చిన్నగూడూరు, ఉగ్గంపల్లిలో నార్కోటిక్ డాగ్ మ్యాక్స్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రాబోయేది తెలంగాణలో కెసిఆర్ ప్రభుత్వమే

మొదటి పేజీ తరువాయి..

తిరిగి తెలంగాణలో గులాబీ జెండాను ఎగురవేయడం ఖాయం అని కేటీఆర్ పేర్కొన్నారు. మరొక్కసారి కార్యకర్తలందరికీ అభివాదం చేస్తూ ధైర్యంగా ఉండండి అంటూ కాన్వాయ్ ఎక్కి కేటీఆర్ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో ఏడో వార్డు కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ అరెల్లి చంద్రశేఖర్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్, రేవెల్లి సర్పంచ్ బందారపు అజయ్ కుమార్, మారం యువరాజు యాదవ్, నలుమాచు రామకృష్ణ, బీసవేణి రాజశేఖర్, గాండ్ల లక్ష్మణ్, శ్రీ పెళ్లి గంగయ్య, వెల్మ స్వామిరెడ్డి, నవీన్ రెడ్డి, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్, పొరండ్ల నితీష్, సంకరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్పేస్‌లో చెత్త.. కుక్కల కేంద్రం..!..

మొదటి పేజీ తరువాయి..

దుర్గంధంతో నరకం

చెత్త నిల్వ కారణంగా ఆ ప్రాంతమంతా భరించలేని దుర్గంధంతో నిండిపోతోందని కాలనీవాసులు వాపోతున్నారు. దోమలు, ఈగలు అధికమై అంటువ్యాధులు ప్రబలే పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు. చిన్నారులు, వృద్ధులు తరచూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై నడవలేని పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంటున్నారు.

కుక్కల అరుపులతో నిద్ర కరువు

డాగ్ బర్త్ కంట్రోల్ సెంటర్‌లో శస్త్రచికిత్సలు చేసిన కుక్కలను ఉంచడంతో రాత్రి వేళల్లో వాటి అరుపులు తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంతంగా నిద్రపోలేకపోతున్నామని, ప్రజల మానసిక ప్రశాంతతకు కూడా భంగం కలుగుతోందని చెబుతున్నారు.

పార్కుగా అభివృద్ధి చేయాలి

ప్రజోపయోగం కోసం కేటాయించిన ఓపెన్ స్పేస్‌ను ఇతర అవసరాలకు వినియోగించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. డాగ్ బర్త్ కంట్రోల్ సెంటర్, చెత్త డంపింగ్ యార్డును వెంటనే ఇతర ప్రాంతానికి తరలించి, ఆ స్థలాన్ని మోడల్ పార్కు లేదా ఓపెన్ జిమ్‌గా అభివృద్ధి చేయాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

విద్యుత్ శాఖ రైతు పొలంబాట-రైతు ప్రజాపాట

మరిపెడ,జూలై 21,ప్రభాత వార్త:



రైతులకు విద్యుత్ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో రైతు పొలంబాట, రైతు ప్రజాపాట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యల్లంపేట, గుర్రపుతండా గ్రామాల్లో అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. గుర్రపుతండా గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 100కెవిఎ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ప్రారంభించారు. రైతులు విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.రైతులకు ఎక్కడైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను నేరుగా సంప్రదించాలని, అలాగే 1912 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాస్, ఏఈ ఎస్.డి. మహమ్మద్, యల్లంపేట ఏఈ ఎం.డి. రూబీనా, విద్యుత్ శాఖ సిబ్బంది వేమన, ఏకాంతాచారి, మహేష్, వీరన్న, రవీందర్, స్థానిక రైతులు బానోతు వెంకన్న, మంగ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

డిల్లీ లాఠీఛార్జ్ ఘటన అత్యంత కిరాతకం.

.కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి రాజీనామా చేయాలి..

సిపిఎం డిమాండ్

కొణిజర్ల జూలై 21ప్రభాత వార్త:

నీట్ ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి సంబంధిత మంత్రులు అధికారులు రాజీనామా చేయాలనే డిమాండ్తో కాక్రోచ్ జనతా పార్టీ, పలు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సోమవార నాడు దేశ రాజధాని ఢిల్లీలో నిరసన కార్యక్రమం చేపట్టగా వారిపై పోలీసు చర్యగా విద్యార్థి లోకంపై అతి కిరాతకంగా వ్యవహరించి లాఠీచార్జి



చేయడం. అట్టి ఘటనకు బీజేపీ ప్రభుత్వం వడిగట్టిన తీరును సిపిఐ ఎం పార్టీ నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసనకు పిలుపునిచ్చింది.అందులో భాగంగా మంగళవారం నాడు కొనిజర్ల మండల కేంద్రంలో స్థానిక సిపిఎం నాయకులు ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన చేపట్టి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో నిరసన చేపడుతున్న కాక్రోచ్ పార్టీ నాయకులు విద్యార్థి సంఘాల పై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి పోలీసులతో అత్యంత కిరాతకంగా లాఠీ ఛార్జ్ జరపడం బాధాకరమని . అందుకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి వేషరతుగా క్షమాపణ చెప్పి,నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో బాధ్యులైన విద్యాశాఖ మంత్రి. ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, కొప్పుల కృష్ణయ్య, బోయినపల్లి శ్రీనివాస్, బుర్రి గోపయ్య, తాత వెంకయ్య, గుడిమల్ల. దేవ సహాయం, లింగాల దేవిడ్ విజయరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ఉద్యమకారుల మహాసభ విజయవంతం

బండి వెంకట్ గౌడ్

కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం నియమించిన కేకే కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఉ ద్యమకారుల అభ్యం తరాలు, సూచనలు స్వీకరించే కార్యక్రమం హైదరాబాద్లోని సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా టి యు జేఏసీ రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి నాయకత్వంలో వేలాది మంది తెలంగాణ ఉద్యమకారులు మహాసభలో పాల్గొని, ఉద్య మకారులకు న్యాయబద్ధమైన గుర్తింపు కల్పించాలని, వారి త్యాగాలకు తగిన గౌరవం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ మహాసభలో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాది మంది ఉద్యమ కారులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని సభలో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టి యు జెఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి,ఖమ్మం నుంచి బండి వెంకట్ గౌడ్, పఠాన్ జలనీ,మహ బూబాబాద్ నుంచి భూక్యా వెంకన్న, వెం కట్ చారి, సత్యనారాయణ, మచ్చ వీరన్న, అనుముల రవీందర్,గాజుల యాదగిరి, మొతుకూరి మల్లేష్, యాదయ్య, క్రిష్ణయ్య నాగులమీర, ప్రకృద్దీన్, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారని బండి వెంకట్ గౌడ్ మంగళవారం తెలిపారు.



మేకలతండా లో ఘనంగా సీత్లా వేడుపాడిపంటల సమృద్ధికి దాటోడీ

కారేపల్లి జూలై 21 ప్రభాత వార్తా

సింగరేణి మండలం మేకలతండా లో సీత్లా(దాటోడీ) పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాడిపంటల సమృద్ధికి బంజార గిరిజనులు ఈ దాటోడి వేడుకను నిర్వహించటం ఆనవాయితీ. గిరిజనులైన లంబాడీలు (బంజారాలు) పవిత్రతో జరుపుకునే మొదటి పండుగ సీత్ల పండుగ. ఆ రోజు సీత్లా భవానీని పూజిస్తారు. కలరా వంటి మహమ్మారులు ప్రబలకుండా భవానీ దేవత కాపాడుతుందని బంజారాల నమ్మకం. ఆషాఢమాసంలో మంగళవారాలలో ఈ పండుగను జరుపుతారు. తండాల సరిహద్దులో (పొలిమేరల) సీత్ల భవానీని ప్రతిష్టిస్తారు. పురుషులంతా కోళ్లు, మేకలతో డప్పు వాయిద్యాలు వాయిస్తూ, మహిళలు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు, లాప్సి పాయసం సమర్పిస్తారు. కోళ్లు, మేకలను బలి ఇచ్చి వాటి పేగుల పైనుంచి పశువులను దాటిస్తారు. అందుకనే దీనిని దాటోడీ అని అంటారు. దీని వలన పశుసంపదకు ఎలాంటి వ్యాధులురాకుండా పాడిపంటలు పండుతాయని గిరిజనుల నమ్మకం. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు.

చోరీ కేసులో నిందితుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు :

ఖానాపురం హవెళి ఇన్స్పెక్టర్ భానుప్రకాష్

ఖమ్మం అర్బన్, జూలై 21(ప్రభాత వార్త)

నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తాళం వేసి ఉన్న ఇళ్లను ముందుగానే గుర్తించి, వాటి లొకేషన్ను తన సెల్ఫోన్లో సేవ్ చేసుకొని, రాత్రి సమయంలో రుద్రంకోట లోని ఓ ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు ఇతర విలువైన



వస్తువులను చోరీ చేసిన కేసులో నిందితుడు లంజపల్లి శేఖర్ అలియాస్ టోనీ (31), ఆటో డ్రైవర్, నివాసం ఖమ్మం నగరం,ముదిగొండ మండలం, ముత్తరాం గ్రామం,చర్చి కాంపౌండ్, ఖమ్మంను అరెస్ట్ చేసి రిమాండ్ కు గ్రతరలించినట్లు ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. దొంగతనాలకు ఉపయోగించే 04 యూఏ 6914 నంబరు గల బజాజ్ డీజిల్ ఆటోను, 31.263 గ్రాముల బంగారు స్వాతిహారం, 9.530 గ్రాముల బంగారు జూకాలు, మాటీలు, ఒక మోటరోలా ఆండ్రాయిడ్ సెల్ఫోన్, ఒక వివో సెల్ఫోన్, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో ఖమ్మం అర్బన్, కొనిజర్ల, చింతకాని, రఘునాథపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు ఇంటి దొంగతనాలు మరియు గొలుసు లాక్కెళ్లిన కేసుల్లో కూడా తన ప్రమేయం ఉన్నట్లు అంగీకరించాడని,నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం 2 కోర్టులో హాజరుపరచడం జరిగినదని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లను విడిచి బయటకు వెళ్లే సమయంలో తలుపులకు నాణ్యమైన తాళాలు వేయడం, సమీప బంధువులు లేదా పొరుగువారికి సమాచారం ఇవ్వడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలనిసూచించారు.

రెండు వర్గాల మధ్య ఘర్షణ ఘటన

ఇరువర్గాలపై కేసులు నమోదు, బైండ్ ఓవర్ చర్యలు..

.కొత్తగూడెం క్రైమ్, జూలై 21 ప్రభాతవార్త:

కొత్తగూడెం 3 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల రెండు వర్గాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ ఘటనకు సంబంధించి ఇరువర్గాలపై చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరిగింది. ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, ప్రజల శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండేలా ఇరువర్గాల వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిరోధించేందుకు చట్టపరమైన చర్యల్లో



భాగంగా ఇరువర్గాల వ్యక్తులను బైండ్ ఓవర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, వ్యక్తిగత లేదా వర్గాల మధ్య తలెత్తే వివాదాలను చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని పరిష్కరించేందుకు ప్రయత్నించకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలు, గొడవలు, దాడులు, ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ఎలాంటి చర్యలనైనా పోలీసులు కఠినంగా పరిగణించి చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజలందరూ పరస్పర సహకారంతో ప్రశాంత వాతావరణాన్ని కొనసాగిస్తూ, చట్టాన్ని గౌరవించి పోలీసులకు సహకరించాలని కొత్తగూడెం 3 టౌన్ పోలీసులు కోరుతున్నారు.



విద్యుత్ షాక్ తో రైతు మృతి

నేలకొండపల్లి, జూలై 21 ప్రభాతవార్త :



బోదులబండ గ్రామం నందు మంగళవారం ప్రమాదవశాత్తు తో విద్యుత్ షాక్ కు గురై అనంతు వీరయ్య (55) అనే రైతు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా.ఉన్నాయి. బోదులబండ గ్రామానికి చెందిన రైతు అనంతు వీరయ్య మంగళవారం పొలం వద్ద మోటార్ స్విచ్ వేసేందుకు వెళ్లాడు. సాగు నీటి సరఫరా కోసం స్విచ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురైయ్యాడు. దీంతో అక్కడిక్కడే రైతు వీరయ్య మృతి చెందాడు. మృతుడు కు భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో మృతుడు వీరయ్య మృతదేహానికి పోస్టుమార్టమ్ ను నిర్వహించారు.

కాంగ్రెస్ నాయకుడు కాంతయ్య మృతి..

నివాళులు అర్పించిన రాయల, పువ్వాడ

కూసుమంచి, జూలై 21 (ప్రభాతవార్త) : ;;

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారుపల్లి కాంతయ్య మంగళవారం తెల్లవారుజామున అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు



పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ హఫీజుద్దీన్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివదేహం వద్ద పూలగుచ్చం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కాంతయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన మృతి పట్ల సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. కాంతయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. కాంతయ్య పెద్ద కుమారుడు శ్రీనివాస్ ఇటీవలే ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా, ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోటు లెనిన్, పి. అంజయ్య, బెల్లంకొండ కిరణ్, భూపాల్ రెడ్డి, చంద్రయ్య, విజయ్ పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటవీ భూముల ఆక్రమణకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

భీమారం, ప్రభాతవార్త:



మండలంలోని గోవిందారం సెక్షన్ పరిధిలోని ఒడ్డాడ్ బీట్‌లో అటవీ భూమిని అక్రమంగా ఆక్రమించుకునేందుకు ప్రయత్నించిన ఘటనపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు స్పందించారు. ఒడ్డాడ్ గ్రామానికి చెందిన బాతుల ఆశీర్వాదం, బాతుల స్వామి అనే ఇద్దరిని మంగళవారం భీమారం తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ కే. వరంధన్ మాట్లాడుతూ, ప్రభుత్వ అటవీ భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అటవీ భూములపై అక్రమంగా ప్రవేశించడం, ఆక్రమించడం లేదా సరిహద్దులను మార్చే ప్రయత్నాలు చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎఫ్ఆర్ఓ కొడిమ్యాల పద్మారావు మాట్లాడుతూ అటవీ సంపదను పరిరక్షి ంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. అటవీ భూములపై ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఎఫ్ఎస్ఓ సుబ్బారావు, ఎఫ్‌బీఓ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ ఉద్యాన పంటల ప్రణాళిక అవగాహన సదస్సు



మేడిపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని వల్లంపల్లి గ్రామంలో మంగళవారం ఉద్యాన పంటల సాగు, ఎల్ నినో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రిప్ పరికరాలు, విషయాలపై ఉద్యాన అధికారి బి.మంజువాణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ నీటితో సాగుకు అనుకూలంగా ఉండే ఉద్యాన పంటలు కూరగాయలు, పండ్లు, పూల సాగు చేసుకోవాలన్నారు.వర్షాభావ పరిస్థితుల్లో, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో ఉద్యాన, ఆయిల్ పామ్, కూరగాయలు, పండ్లు, సాగు చేయాలన్నారు. రోజు వారీగా ఉపయోగించే నూనె, కూరగాయలు, పండ్లు, పూలు మొదలైన పంటల దిగుమతులపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించాలన్నారు. గ్రామంలో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి నిచ్చే, కూరగాయలు, పండ్లు, పూలు, మల్బరీ, ఉల్లి మొదలైన మార్కెట్ డిమాండ్ ఉన్న తోటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ సి సి ఎల్ సీఈఓ ఉమామహేశ్వర, డైరెక్టర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు..

టీఆర్ఎస్ లో చేరిన బీఆర్ఎస్ నేతలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి విజయ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి తెలంగాణ రక్షణ సేన నేత డాక్టర్ రఘు ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. దాదాపు 40 మందితో కలిసి టీఆర్ఎస్ లో చేరగా వారికి డాక్టర్ రఘు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



అంతర్‌జిల్లా దొంగల ముఠా అరెస్ట్

బంగారు గొలుసు, మొబైల్ ఫోన్లు స్వాధీనం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో అమాయక ప్రజలను, ముఖ్యంగా వృద్ధులను లక్ష ్యంగా చేసుకుని దృష్టి మళ్లించి బంగారు ఆభరణాలు అపహరిస్తున్న దొంగల ముఠాను పట్టుకొని అరెస్ట్ చూపారు. కోరుట్ల సీఐ లక్ష్మీ ్మనారాయణ వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా ప్రశాంత్ నగర్ కు చెందిన అల్లెపు కృష్ణ, కుంచెపు శ్రీకాంత్, అల్లెపు రాజ్‌కుమార్ లు సిద్దిపేట ప్రాంతంలో గుర్తుపడే అవకాశం ఉండటంతో ఇతర ప్రాంతాల్లో వరుస దొంగతనాలు చేయాలనే ఉద్దేశంతో కోరుట్లకు వచ్చారన్నారు. ఈనెల 15న కోరుట్లకు చేరుకుని స్థానిక లాడ్జిలో బస చేసి, మరుసటి రోజు బస్టాండ్ పరిసరాల్లో వృద్ధులను లక్ష ్యంగా చేసుకున్నారు. ఈనెల 16న కోరుట్ల బస్టాండ్ వద్ద ఓ సుమారు 70 ఏళ్ల వృద్ధురాలిని పరిచయం చేసుకుని, పెన్షన్‌ను రూ.2వేల నుంచి 4వేలకు పెంచిస్తామని నమ్మబలికారు.అనంతరం ఆమెను కోరుట్లలోని ఎస్బిఐ బ్యాంకు సమీపానికి తీసుకెళ్లి, బంగారు ఆభరణాలు ధరించి ఉంటే పెన్షన్ రాదని మాయమాటలు చెప్పి మెడలో ఉన్న లక్ష్మీ ్మదేవి బిళ్లల బంగారు గొలుసును తీసుకుని, పెన్షన్ ఫారాలు తెస్తామని చెప్పి అక్కడి నుంచి పరారయ్యారు.తదుపరి నిందితులు మరిన్ని దొంగతనాలు చేయాలనే ఉద్దేశంతో లాడ్జిలోనే ఉంటుండగా కోరుట్ల పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు 24 గ్రాముల బరువున్న లక్ష్మీ ్మదేవి బిళ్లల బంగారు గొలుసు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.విచారణలో ప్రధాన నిందితుడు అల్లెపు కృష్ణపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో 100కు పైగా కేసులు నమోదైనట్లు, ఇతర ఇద్దరు నిందితులపై కూడా పలు దొంగతనాల కేసులు ఉన్నట్లు వెల్లడైంది. పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు గొలుసు, మొబైల్ ఫోన్లను చట్టపరమైన పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపర్చేందుకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు, పెన్షన్ పెంపు, బ్యాంకు పనులు, ఇతర హామీల పేరుతో మాట్లాడితే అప్రమత్తంగా ఉండాలని, విలువైన బంగారు ఆభరణాలను అపరిచితులకు అప్పగించకూడదన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్112కు సమాచారం అందించాలని కోరుట్ల పోలీసులు విజ్ఞప్తి చేశారు.

మద్యం మత్తులో ఆర్టీసీ బస్టాండ్ నుంచి బస్సు ఎత్తుకెళ్లిన వ్యక్తి

మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొన్న బస్సు పట్టుకున్న పోలీసులు

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్ల బస్టాండ్ 9వ నంబర్ ప్లాట్ ఫామ్ నుంచి ఆర్టీసీ బస్ ను గుర్తుతెలియని వ్యక్తి ఎత్తుకెళ్లిన సంఘటన మంగళవారం జరిగింది. ఆర్టీసీ అధికారుల వివరాల ప్రకారం కల్లూరు మోడల్ స్కూలుకు వెళ్లే బస్సు టీఎస్ 08 జెడ్ 0103 బస్సును బస్సు డ్రైవర్ ప్రవీణ్, కండక్టర్ గంగాధర్ లు 9వ నెంబర్ ప్లాట్ ఫామ్ వద్ద నిలిపి టీ తాగేందుకు వెళ్లారు. దీంతో బస్సును ధర్మపురి మండలం నాగారం గ్రామానికి చెందిన కందుల సాంబయ్య అనే వ్యక్తి బస్సు ను ఎత్తుకెళ్లి మెట్పల్లి వైపు వెళ్లారు. గమనించిన ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందజేశారు. సీసీ కెమెరాల ద్వారా బస్సును గమనించిన పోలీసులు మెట్పల్లి మండల శివారులో సాంబయ్యని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో బస్సుకు అడ్డు వచ్చిన మూడు ద్విచక్ర వాహనాలను సైతం సాంబయ్య ఢీకొన్నాడు. దీంతో వారికి స్వల్ప గాయాలయ్యాయి. మెట్పల్లి మండల శివారులోని గండి హనుమాన్ దేవాలయం వద్ద గల చెట్టును ఢీకొన్నాడు. పట్టుబడ్డ సాంబయ్య ను పరీక్షలు నిర్వహించగా మద్యం మత్తులో ఉన్నట్టు గమనించారు. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.



ప్రభుత్వానికి-సమాజానికి వారధులైన గల్ఫ్ ప్రవాసీ సేవకులకు ఘన సన్మానం

భీమారం, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో నిర్వహిస్తున్న ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి కార్యక్రమం మంగళవారం మరో విశిష్ట ఘట్టానికి వేదికైంది. విదేశాల్లో, ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు ప్రవాస కార్మికులకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కువైట్ ఎన్నారై మహ్మద్ సుభాన్ సోహైల్, కువైట్ రిటర్నీ గంగుల మురళీధర్ రెడ్డిలను తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ సభ్యుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రవాస భారతీయులకు స్వచ్ఛందంగా సేవలందిస్తున్న సామాజిక సేవకులు ప్రభుత్వానికి, సమాజానికి వారధిగా నిలుస్తున్నారని అన్నారు. వారి సేవా భావం ఎంతోమందికి ఆదర్శప్రాయమని కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఖిసీఎం ప్రవాసీ ప్రజావాణిఖి హెల్ప్‌డెస్క్ లైజన్ ఆఫీసర్ భార్గవి నద్దునూరి, కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

తిరుపతిలో హనుమ అవార్డులు అందుకున్న అక్షిత మీనాక్షి నృత్య కళానిలయం

విద్యార్థుల ప్రతిభ

భీమారం, ప్రభాతవార్త:

తిరుపతిలోని మహతీ ఆడిటోరియంలో అభినయ కళా ఆర్ట్స్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన విద్యార్థిని వడ్లకొండ అక్షి త విశిష్ట ప్రతిభ కనబరిచి హనుమ అవార్డును సొంతం చేసుకుంది. మన్నెగూడెం గ్రామానికి చెందిన వడ్లకొండ సుదర్శన్ కుమార్తె అక్షి త ప్రస్తుతం 9వ తరగతి చదువుతోంది. ఈ పోటీల్లో మీనాక్షి నృత్య కళానిలయానికి చెందిన మొత్తం 35 మంది విద్యార్థులు వివిధ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను, న్యాయనిర్ణేతలను ఆకట్టుకున్నారు. వారి అద్భుత ప్రదర్శనలకు గుర్తింపుగా నిర్వాహకులు హనుమ అవార్డులను ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయి వేదికపై ప్రతిభ చాటిన అక్షి తతో పాటు మీనాక్షి నృత్య కళానిలయం విద్యార్థులను పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని



ఎల్‌నినో ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలి

-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఎల్‌నినో ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ ఐడిఓసి కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం గణనియంగా తగ్గే అవకాశం ఉదని, దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ, దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో వర్షాభావ ప్రభావం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. వర్షాభావ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు సీనియర్ ఐఏఎస్ అధికారి దేవసేనను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నుంచి జిల్లాలను ఎలా గట్టెక్కించాలి, రైతులకు ఎలాంటి భరోసా కల్పించాలి, తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎలాంటి చర్యలు చేపట్టాలనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. వర్షాభావ పరిస్థితులపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించి, రాష్ట్రానికి అందాల్సిన సహాయం, కేంద్రం నుంచి పొందాల్సిన మద్దతుపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు.



నా తెలంగాణ కోటి రతనాల వీణ..

-నేడు దాశరథి

కృష్ణమాచార్యుల జయంతి

చిన్నగూడూరు,జూలై 21,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజల కన్నీరు అగ్నిధారగా మలచి నిజాం పాలన మీదకు ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి తెలుగు మాట వినిపిస్తేనే ఒంటిపై తేళ్లు పాకినట్లు విహరించిన నాటి నిజాంను ముక్కుసూటిగా 'ఓ నిజాం పిశాచమా' అన్ని దిక్కరించి 'ముసలి నక్కకు రాచరికంబు దక్కునే' అని ఎదురించిన కవికి ఎన్ని గుండెలుండాలి.. 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ చాటిన ప్రజాకవి దాశరథి జయంతి నేడు. అలాంటి తెలంగాణ యెధుడు ప్రముఖ కవి డాక్టర్ దాశరథి కృష్ణమాచార్యులు పుట్టిన గడ్డ చిన్నగూడూరు దాశరథిని సజీవంగా కాకుండా తన విగ్రహాన్ని గ్రామస్థులు 30నవంబర్2008న తెలంగాణ యుద్ధనౌక గద్దర్ చేతుల మీదుగా దాశరథి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు.

-దాశరథి జీవిత విశేషాలు:

దాశరథి కృష్ణమాచార్యులు 22జూలై1925న మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు గ్రామంలో జన్మించారు. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషన్, భోపాల్‌లో ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బి.ఏ చదివాడు. చిన్నతనంలోనే పద్యం అల్లడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ భావాలకు ఆకర్షితుడై పార్టీలో చేరారు. ఆ పార్టీ వైఖరి నచ్చక పార్టీ నుండి బయటకు వచ్చి హైద్రాబాద్ సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయునిగా, పంచాయతీ ఇన్‌స్పెక్టర్‌గా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశారు. సాహిత్యంలో దాశరథి కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు వ్రాశారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమి బహుమతులు గెల్చుకున్నారు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్లను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేరుతో అనువదించాడు.

-నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం:

నిజాం పాలనలో రకరకాల హింసలను అనుభవిస్తున్న తెలంగాణను ఊసి చలించిపోయి పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం దాశరథి పీడిత ప్రజల గొంతుకగా మారి నినదించాడు. ఆధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామబాద్‌లోని ఇందూరు కోటలో ఆయనతో పాటు మరో 150మందిని ఖైదు చేసి అందులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నారు. పళ్లు తోముకోవడానికి బొగ్గు ఇవ్వగా దాంతో గొడలపై పద్యాలు వ్రాసి శిక్ష అనుభవించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977నుండి 1983వరకు పనిచేశారు. 1987నవంబర్ 5న ఉదయం కాలకృత్యాలకు వెళ్లి దాశరథి అక్కడే పడిపోయి శాశ్వతంగా కన్నుమూశాడు.

-చిన్నగూడూరు మండలానికి దాశరథి నామకరణం చేయాలి:

ప్రముఖ కవి దాశరథి కృష్ణమాచార్యులు జన్మించిన చిన్నగూడూరు మండలానికి దాశరథి మండలంగా నామకరణం చేయాలని ప్రజలు, కళాకారులు, అభ్యుదయ వాదులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

చిన్నగూడూరు,జూలై 21,ప్రభాతవార్త:



మండలంలో ఎవరైనా మాదకద్రవ్యాల వినియోగం, రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిన్నగూడూరు ఎస్సై కుశకుమార్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు మంగళవారం చిన్నగూడూరు, ఉగ్గంపల్లిలో నార్కోటిక్ డాగ్ మ్యాక్స్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ రైతు పొలంబాట-రైతు ప్రజాపాట

మరిపెడ,జూలై 21,ప్రభాత వార్త:



రైతులకు విద్యుత్ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు మరిపెడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో రైతు పొలంబాట, రైతు ప్రజాపాట కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యల్లంపేట, గుర్రపుతండా గ్రామాల్లో అధికారులు రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. గుర్రపుతండా గ్రామంలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 100కెవిఎ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. రైతులు విద్యుత్ సరఫరా, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.రైతులకు ఎక్కడైనా విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులను నేరుగా సంప్రదించాలని, అలాగే 1912 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ సబ్ డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాస్, ఏఈ ఎస్.డి. మహమ్మద్, యల్లంపేట ఏఈ ఎం.డి. రూబీనా, విద్యుత్ శాఖ సిబ్బంది వేమన, ఏకాంతాచారి, మహేష్, వీరన్న, రవీందర్, స్థానిక రైతులు బానోతు వెంకన్న, మంగ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-డాక్టర్ గుగులోత్ రవి

మరిపెడ,జూలై 21,(ప్రభాత వార్త):

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరిపెడ ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి సూచించారు. మంగళవారం మరిపెడలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ గుగులోత్ రవి, డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుగులోత్ రవి మాట్లాడుతూ వర్షాకాలంలో వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం అధికంగా ఉంటుందని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, మరిగించిన నీటిని తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాలు లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే నిరక్ష్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శిబిరంలో సుమారు 150 మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగమణి, బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర, సహ కోఆర్డినేటర్లు జుజ్జూరి ఉపేంద్ర, గుగులోత్ కవిత, ఆశ కార్యకర్తలు శ్రీదేవి, అనసూర్య, వినోద్, గ్రూప్ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



బయటి ఆహార పదార్థాలతో..ప్రమాదం సుమా..వద్దు

వాటి జోలికి పోవద్దు..స్లో పాయిజన్ లా ఆరోగ్యాన్ని తినేస్తుంది.

బాల్యం నుంచే వాటిని పిల్లలకు దూరం చేయాలి.

పిజ్జాలు..బర్గర్ లు..శీతల పానీయాలతో ముప్పు.

పోషకాహారం పై పిల్లలకు మక్కువ పెరిగేలా చూడాలి.

వేడివేడి పదార్థాలు చూడగానే నోరూరుతుంది.తినకుండా ఆగడం పెద్దలకే కష్టం.ఇక పిల్లల సంగతి ప్రత్యేకంగా చె ప్ప నవసరం లేదు.అయితే పిల్లల మారం చేస్తున్నారనో..రుచిగా ఉన్నాయనో..జింక్ ఫుడ్ ను వారికి అలవాటు చే యడం శ్రేయస్కరం కాదు.బయటకు వెళ్లిన ప్రతిసారి పిజ్జాలు..బర్గర్ లు..పిల్లలకు కొనిచ్చే అలవాటు ఇప్పటికీ ఉం టే దానికి పుల్ స్టాప్ పెట్టాలి.లేదంటే భవిష్యత్తులో పిల్లల ఇబ్బందులకు..మనమే కారణమవుతా మంటున్నారు ని పుణులు.బిస్కెట్లు..పిజ్జాలు..బర్గర్ లు..శీతలపానీయాలు అధికంగా తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్యానికి న ష్టం జరుగుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ విషయాన్ని గుర్తించక ఇష్టానుసారముగా పిల్లలకు ఆ యా పదార్థములు ఇస్తే..వారి ఆరోగ్యాన్ని మనమే చేతులారా దెబ్బతీసినట్లు అవుతుంది.బయట ఆహార పదార్థ ముల ఆరోగ్యంపై వైద్య నిపుణులు అందిస్తున్న ప్రత్యేక కథనం.

ఏన్కూరు,జూలై 21, ప్రభాతవార్త:

కొవ్వు పెరిగేలా చేస్తుంది..పిజ్జాలు..బర్గర్ లు..కొన్ని రకాల బిస్కెట్లు..శీతల పానీయాలలో ప్రిక్టోజ్..సిట్రిక్ యాసిడ్.. సోడియం వంటివి కాలేయానికి తీవ్రమైన నష్టాన్ని కలుగ జేస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఆయా పదా ర్థాలలో అధిక మొత్తములో ఉండే క్యాలరీలు పేరుకు పోయి..కొవ్వు పెరిగేందుకు దోహదం చేస్తుంది.ఈకొవ్వు శరీర ముతో పాటు కాలేయంలోనూ పేరుకు పోతే..దాని పని తీరు మందగించడమే కాకుండా క్రమేపి రోగాల దరి చేరు తుంది.అందువల్ల అటువంటి పదార్థములకు దూరంగా ఉండాలి.

మళ్లీ మళ్లీ తినాలనిపించినా..

బయట కొన్ని ఆహార పదార్థములు రుచికరంగా ఉంటాయి.అందుకే పిల్లలు మళ్లీ మళ్లీ తినాలని కోరుకుంటారు.పి ల్లలు తొలుత బిస్కెట్లు..చాక్లెట్లు..ఇతర ప్యాక్ డ్ ఫుడ్స్ తో జీవితాన్ని ప్రారంభిస్తున్నారు.ఉదయం లేచింది..మొద లు రాత్రి పడుకు నేంత వరకు అధిక శాతం పిల్లలు బిస్కెట్లు..చాక్లెట్లు..కూల్ డ్రింకులు..పిజ్జాలు..బర్గర్ లు అంటూ రుచికరమైన పదార్థాలపైనే ఆసక్తి చూపుతున్నారు.వీటికి దూరంగా ఉంచాల్సి న బాధ్యత తల్లిదండ్రులదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.బిస్కెట్లు..కూల్ డ్రింకులు..పిజ్జాలు..వల్ల కాలేయ వ్యాధులు..ఒబేసిటీ వంటి సమస్యల బారి న పడే అవకాశం ఉన్నందున వాటికి దూరంగా ఉండేలా చూడాలి.ప్రత్యామ్నాయంగా పోషకాలతో కూడిన ఆ హారాన్ని పిల్లలకు అలవాటు చేయాలని సూచిస్తున్నారు.

రుచి కోసం రసాయనాలు..

బిస్కెట్లు..చాక్లెట్లు..పిజ్జాలలో రుచి కోసం సిట్రిక్ యాసిడ్..సోడియం క్లోరైడ్..యానో సోడియం..గ్లూబామెట్..ఫ్లేవర్ కోసం రసాయనాలు కలుపుతుంటారు.వీటిని తినడము వల్ల మళ్లీ..మళ్లీ తినాలని కోరిక పెరుగుతుంది.ఈ కారణ ముగానే పిల్లలు ఈ ఆహా ర పదార్థములకు బానిసలుగా మారుతుంటారు.తరచుగా తినడం వల్ల..అనేక ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి.ప్రధానంగా ఇవి తినడం వల్ల లివర్ వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఒక పరిశోధ నలో వెల్లడైంది.దీంతోపాటు హైపర్ ఆక్టివ్..ఒబిసిటీ వంటివి వేధిస్తాయి.శీతల పానీయాలలో సీసం..కాడ్మియం..క్రో మియం..వంటి లో హాలను వినియోగిస్తారు.వీటి వల్ల పలు రకాల వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది.

పోషకాలతో కూడిన ఆహారాన్ని అలవాటు చేయడం మంచిది..

బాల్యం నుంచే పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించడం అలవాటు చేయడం మంచిది.అదే సమయం లో బయట ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి.ఇంట్లోనే చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థములను అందిం చాలి.మొదట్లో కొంత ఇబ్బంది పడిన అలవాటు పడతారు. కొన్ని రకాల పిండి పదార్థాలు..రుచిగా తయారు చేసి అందించడం వల్ల పిల్లలలో బయట ఆహార పదార్థముల పట్ల విముఖత ఏర్పడే అవకా శం ఉంది.ఇంట్లో తయారీకి కొంత ఇబ్బంది అయినా భవిష్యత్తులో ఇబ్బందులను తొలగించుకోవాలంటే ఇదే మంచిది.అదే సమయంలో బయ ట ఆహార పదార్థముల పట్ల తల్లిదండ్రులు కూడా ఆసక్తి చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.



సిపిఎం సీనియర్ నేత లక్ష్మయ్య మృతినివాళులర్పించిన నేతలు

కారేపల్లి జూలై 21 ప్రభాతవార్త

కొన్ని సంవత్సరాలుగా సిపిఎం పార్టీలో క్రియాశీలక నేతగా వ్యవహరించిన గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన ఎర్రబల్లి లక్ష్మ య్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం సిపిఎం నేతలు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నేతలు మెరుగు సత్యనారాయణ భూక్య వీరభద్రం కే నరేంద్ర లు



మాట్లాడుతూపార్టీలో నిత్యం ప్రజా సమస్యలపై పనిచేసిననేత లక్ష్మ య్య సేవలు మరువలేనివని అన్నారు. మాదారం ప్రాంతంలో అనేక ప్రజా సమస్యలు పేదలకు ఇండ్లు ఇప్పించడంలోను, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో, క దళిత కాలనీకి ముఖ్యంగా గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు.. ఆయన బాటలో నడవడం, ఆశయాలు సాధనకు కృషి చేయడమే ఎర్రబెల్లి లక్ష్మ య్య కి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయినాగేశ్వరరావు,మండల కమిటీ సభ్యులు జీ వెంకన్న, మాదారం శాఖ కార్యదర్శి పాపినేని నాగేశ్వరరావు, గుంపెల్ల గూడెం శాఖ కార్యదర్శి లక్ష్మ య్య చిన్న కుమారుడు ఎర్రబెల్లి సతీష్, పెద్ద కుమారుడు రాము, పార్టీ నాయకులు పొట్లకాయల రమేష్, ప్రజానాట్యమండలి నాయకులు కరకపల్లి రాయమల్లు, భాగం వెంకట అప్పారావు, వేములపల్లి రమణ, ఎర్రబెల్లి నాగేంద్రబాబు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా బాధ్యతలు చేపట్టిన విద్యుత్ అధికారులు

వైరా టౌన్ జులై 21 (ప్రభాతవార్త)

విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్లో సబ్ ఇంజనీర్లుగా పనిచేస్తున్న ఆర్ నాగేశ్వరరావు,సిహెచ్ ఆదినారాయణ మరియు కె.వి.ఆర్.కె భరద్వాజ్, అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్లుగా పదోన్నతి పొంది, వైరా టౌన్ ,కొనిజర్ల మరియు పెద్దగోపతి సెక్షన్ లలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్లుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు వైరా డివిజనల్ ఇంజనీర్ వై. రమేష్ కుమార్ ని మర్యాదపూర్వకంగా వైరా డివిజన్ ఆఫీసులో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా సబ్ డివిజన్ ఏ డి ఈ పి కిరణ్ కుమార్, ఇన్చార్జి ఏఈలు సురేష్, నరేష్ మరియు డివిజన్ ఆఫీస్ సిబ్బంది పాల్గొని నూతనంగా జాయిన్ అయినటువంటి ఏఈలకు అభినందనలు తెలియజేశారు.



24వ తేదీన కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం

కారేపల్లి, జులై 21 ప్రభాతవార్త

దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు,ఈవో కటుకూరి వెంకటయ్య తెలిపారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం వారు మాట్లాడుతూ. దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు ,పూజసామాగ్రి!!!అమ్మకొనే లైసెన్స్ హక్కు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గనువారు లక్ష రూ.ప్రథమ ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గనాలన్నారు. హెచ్చుపోట దారులకు గ్రలైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుంద న్నారు.బహిరంగ వేలం ను ఆలయ ప్రాంగణంలో జులై 24 వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటంజరుగుతుందన్నారు.బహిరంగవేలములో లైసెన్స్ హక్కులో పాల్గొనువారు వేలము యొక్క ధరావత్తు నగదు రూపేణ చెల్లించి పాల్గొన వలెను. ఫోన్ పేలు చెల్లనేరవు.బహిరంగవేలములో పాల్గొన దలచినవారు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ తప్పని సరిగా ఇవ్వవలయును.దేవస్థానమునకు బకాయివున్నవారు కానీ, దేవస్థానమునకు ఎలాంటి లావాదేవీలు ఉన్నవారు గతములో వేలము పాట సొమ్ము చెల్లింపులో జాప్యము చేసిన వ దేవాదాయశాఖ ఉద్యోగులు మైనరులు బహిరంగ వేలములో పాల్గొనుటకు అనర్హులు. అన్నారు.హెచ్చుపాటదారుడు ధరావత్తు సొమ్ముతో కలిపి హెచ్చుపాట సొమ్ములో 1/2 శాతం పాట ముగిసిన వెంటనే నగదు చెల్లించి తగు రశీదు పొందవలెను. మిగిలిన పైకము కంటే హెచ్చుపాటదారుడు పాటదారు పేరున చెక్కును ఇవ్వవలయును. లేనియెడల ధరావత్తు సొమ్ము దేవస్థానమునకు అపరాధ సొమ్ము క్రింద జమ చేసుకొని లైసెన్స్ రద్దుపరిచి తిరిగి వేలం నిర్వహించబడును.బహిరంగ వేలంపాట లైసెన్స్ హక్కు కాలపరిమితి 15102026 గురువారం నుండి 25102026 ఆదివారం వరకు 11 రోజులు మాత్రమే అమలులో ఉంటుందని పేర్కొన్నారు.



పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

దోమల నివారణకు చర్యలు

ఉసిరికాయలపల్లి సర్పంచ్

కారేపల్లి జూలై 21 ప్రభాతవార్త

వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పంచాయితీలో ప్రధాన రహదారి మార్గాల మరమ్మత్తులతోపాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని ఉసిరికాయలపల్లి గ్రామ సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోమంగళవారం డ్రై డే సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భూక్య నిరంజన్ పర్యవేక్షణలో పారిశుధ్య పనులతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు మురికి నీరు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి మార్గాలపై వరద నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు .. గ్రామస్తులు ఇళ్లలో మీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులకు ప్రజల సహకారం ఉండాలన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రహదారుల ప్రక్కన వరదనీరు ఆగిపోవడంతో ఇబ్బందికరంగా మారేది అన్నారు. వరద నీరు తొలగించడమే కాకుండా మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక కు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొడుగు విజయ ఏఎన్ఎం జయమ్మ ఆరోగ్య , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండించిన వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్

"విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది

"కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: కట్ల సంతోష్

వైరా టౌన్ జూలై 21 (ప్రభాతవార్త

) ఢిల్లీలో విద్యార్థులు, యువత చేపట్టిన శాంతియుత నిరసనపై పోలీసులు లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తీవ్రంగా ఖండించారు.విద్యా వ్యవస్థలో నెలకొన్న అవకతవకలు, నీట్, జేఈఈ పరీక్షల పేపర్ లీకేజీలు తదితర అంశాలపై పార్లమెంట్‌కు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, యువతపై ఢిల్లీ పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి రోడ్డుపై ఈడ్చుకుంటూ విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు.దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సింది పోయి వారి గొంతును అణచివేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. విద్యా వ్యవస్థలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర



విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ చరిత్రలో ఈ ఘటన ఒక చీకటి రోజుగా నిలిచిపోతుందని పేర్కొన్న కట్ల సంతోష్, విద్యార్థులపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, ఈ ఘటనపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సుమోటోగా స్వీకరించి సమగ్ర నివేదిక తెప్పించి, విద్యార్థుల హక్కుల ఉల్లంఘనకు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులు తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, బలప్రయోగంతో ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని కట్ల సంతోష్ పేర్కొన్నారు.

ఢిల్లీలో విద్యార్థిని విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసిన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలి.

ఏన్కూరు ప్రధాన సెంటర్ లో నిరసన.

కేంద్ర మంత్రి ధర్మేందర్ ప్రధాన్ దిష్టి బొమ్మ దగ్ధం.

సీపీయం మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు.

ఏన్కూరు, జూలై 21, ప్రభాతవార్త:

ఢిల్లీలోని..జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థిని..విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేసి న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని..కోరుతూ సీపీయం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏనుకూరులో ప్రధాన జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్ర ధాన్ వెంటనే రాజీనామా చేయాలి అని ఆయన దిష్టిబొమ్మను ప్రధాన సెంటర్లో దహనం చేశారు.ఈ సందర్భంగా సీ పీయం మండల కార్యదర్శి దొంత బోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఢిల్లీలో విద్యార్థిని..విద్యార్థులు శాంతి యుతంగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపడుతుంటే..పోలీ సులు కర్కశంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని..కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయా లని ఆయన డిమాండ్ చేశారు.ఇటీవల జరిగిన నీట్ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో..గత 22 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్ కు మద్దతుగా విద్యార్థిని..విద్యార్థులు శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేపడితే..కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిం చి విద్యార్థులపై పోలీసులతో లాఠీ ఛార్జ్ జరిపిందని ఇది నియంతృత పాలనకు నిదర్శనం అని ఆయన అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని..ఎన్.ఏ.టి సంస్థను వెంటనే ర ద్దు చేయాలని..కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇలాంటి ప్రజా వ్యతిరేక..నిరంకుశ పాలనను కొనసాగిస్తే సీ పీయం పార్టీ చూస్తూ ఊరుకోదని వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.అ దే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం..ఖాళీగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్ర భుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్య లక్ష్మ,సీపీయం మండ ల కమిటీ సభ్యులు ఏర్పుల రాములు,బుచ్చాల వెంకటేశ్వర్లు,కాలంగి నాగయ్య,సూడే ధర్మ,పాల్గొన్నా రు.



విద్యా శాఖలో ఆడిట్ నిర్వహించిన ఆడిట్ కమిటీ సభ్యులు

వైరా టౌన్ జూలై 21 (ప్రభాతవార్త)

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ లో జరుగుతున్న సోషల్ ఆడిట్ లో భాగం గా వైరా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో ఈరోజు సోషల్ ఆడిట్ ప్రారంభమైంది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ నియమించిన సోషల్ ఆడిట్ కమిటీ సభ్యులు. సంపత్, చైతన్య కుమార్ తొలి రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గన్నవరంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి గరకపాడు కాంప్లెక్స్ పరిధిలోని గరికపాడు, సిరిపురం (కెజి) ఉన్నత పాఠశాలలు అలాగే గవర్నమెంట్ హై స్కూల్ వైరా, రెబ్బవరం క్లస్టర్స్ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సోషల్ ఆడిట్ నిర్వహించబడుతుంది. ఈ ఆడిట్ లో పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగం, భౌతిక సౌకర్యాలు, విద్యుత్ తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, పారిశుద్ధం, ప్రయోగశాలలు, డిజిటల్ పరికరాల వినియోగం, క్రీడా సామగ్రి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆడిట్ కమిటీ విచారించింది. సోషల్ ఆడిట్ అనంతరం సమగ్ర నివేదికను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖకు సమర్పించనున్నారు. ఆడిట్ కమిటీ సభ్యులు చైతన్య కుమార్ మాట్లాడుతూ. అందరు ప్రధానోపాధ్యాయులు సోషల్ ఆడిట్‌కు సంబంధించిన రికార్డులు, నివేదికలు, ధ్రువపత్రాలు, మెటీరియల్, స్టాక్ రిజిస్టర్స్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చావా శ్రీనివాసరావు, గన్నవరం గ్రామ సర్పంచ్ యేను, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ముచ్చర్ల లో బోరు మోటర్ రిపేర్ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ మంగళ వారం బోరు మోటర్ కు మరమ్మతులు నిర్వహించారు.గొల్ల బజార్ లో ఉన్న బోరు మోటారు రిపేరు కొరకు బోరును పైకి లేపు తుండగా రాకపోతే చైన్ రిడ్ తో మరమ్మ తులు నిర్వహించారు.పైప్లైన్ లీక్ పనులు కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి పి.అనురా ధ,పంచాయతీ వార్డ్ సభ్యులు,గ్రామ పెద్ద లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లి లో వైభవంగా చండి, లక్ష్మీ గణపతి హోమాలు

కామేపల్లి, జూలై 21 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన కామేపల్లిలో గత రెండు రోజులుగా బాలత్రిపుర సుందరి ఇష్ట కామేశ్వరి స్వామి దేవాలయ ప్రాంగణం లోని గురుదేవుల మందిరంలో అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో హోమాలు నిర్వ హించారు.గ్రామంలో గురుహరి హర మహా క్షేత్ర ఆలయ నిర్మాణాలకి అనుకూలత సిద్ధించేందుకు అవధానులు బలగం భా ర్గవ శర్మ శిష్య బృందం శరన్ పవన్, సాయి రామకృష్ణ నరసింహ శర్మ నేతృత్వం లో శివునికి లక్ష్మీ పాశుపత అభిషేకం, చండీ హోమం, మంగళవారం 401 తామర పూలతో లక్ష్మీ మూల మంత్ర సహిత లక్ష్మీ గణపతి



హోమం తో పాటు 41 సార్లు మండల హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత వైభవంగా కన్నుల పం డుగ జరిగింది.అభిషేకాలు,హోమం విశిష్టతను భక్తులకు భార్గవ శర్మ వివరి ంచారు.అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ,వాస్తు పండితులు ఫణి శర్మ, మహంకాళి రామ నరసయ్య,దమ్మాలపాటి శివాజీ,బండి శ్రీనివాస్,కేశగాని నాగయ్య, ఎర్ర తిరుపతిరావు, దీవెల నరసింహారావు, శేషారావు, కోటగిరి రాము ,రాజేంద్రప్రసాద్,గుగ్గిల రవి,మనోజ్ కుమార్,పి. సైదులు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా మారిన ప్రధాన రహదారి

గుంటల మయమైన సిసి రహదారి

నిధుల మంజూరి కోసం నిరీక్షన

ఎమ్మెల్యే సారు పట్టించుకోండి!

కారేపల్లి జూలై 21 ప్రభాతవార్త

భాగ్యనగర్ తండా ఆర్ అండ్ బి రోడ్డు నుండి పంచాయతీ కార్యాలయం వెళ్లే ప్రధాన రహదారి మార్గం అధ్వాన్నంగా మారడంతో పాటు గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో ఏర్పాటుచేసిన సిసి రహదారి మార్గం గుంటలమయమై వరద నీరు నిలుస్తుండడంతో పాదచారులు సైతం నడవలేని దుస్థితి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి . సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామం నందు కొన్ని సంవత్సరాల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. గతంలో వేసిన రోడ్డు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో కొద్ది నెలల్లోనే రహదారి పూర్తిగా పగిలిపోవడంతో పాటు లోతైన గుంటలు ఏర్పడ్డాయి. దీనికి తోడు సరైన డ్రైనేజీ మార్గం లేకపోవటం కూడా ప్రధాన సమస్యగా మారింది దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రహదారికి ఇరువైపులా కొందరు ఎత్తుగా మట్టి పోయడంతోపాటు ఇళ్ళ ముందు మెట్లు ఏర్పాటు చేశారు. దీంతో రహదారి మార్గం ఇరుకుగా మారడంతో పాటు ఎదురుగా వాహనాలు వస్తే పక్కకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. గతంలో పంచాయితీ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో నేడు మరింత అధ్వానంగా తయారైంది. కొందరు రహదారి మార్గం పై వాడుక నీరు ప్రవహిస్తుండటం ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుత పరిస్థితులు సీసీ రహదారి మార్గాన్ని పూర్తిగా తొలగించి నూతన సీసీ ఏర్పాటు జరిగేలా వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.



చదువుతో పాటు సామాజిక విలువలు

రైతు కష్టాలను ప్రతిబింబించిన చిన్నారులు.

జాగృతి విద్యా విహార్ హైస్కూల్‌లో వినూత్న కార్యక్రమం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



నేటి విద్యావ్యవస్థ మార్కులు, ర్యాంకులకే పరిమితమవుతున్న తరుణంలో, జగిత్యాల జాగృతి విద్యా విహార్ హైస్కూల్ యాజమాన్యం విద్యార్థులకు చదువుతో పాటు సామాజిక విలువలు, ప్రకృతి పరిరక్షణ, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించేలా వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు రైతుల కష్టాలను ప్రతిబింబించేలా ప్రదర్శన నిర్వహించారు. అనావృష్టి కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించారు. అనంతరం మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షి స్తూ వరుణ దేవునికి సామూహిక ప్రార్థనలు చేశారు. అమాయకత్వానికి ప్రతిరూపాలైన చిన్నారుల నిష్కల్మషమైన ప్రార్థనలు, ప్రకృతి పట్ల వారి ప్రేమ, రైతుల పట్ల ఉన్న అభిమానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే సేవాభావం, ప్రకృతి పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత పెంపొందించే దిశగా జాగృతి విద్యా విహార్ హైస్కూల్ చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రైతు కష్టాలను హృదయానికి హత్తుకునేలా ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జంగిలి తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జంగిలి రమ పాటు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి, ఇలాంటి సామాజిక చైతన్య కార్యక్రమాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.

వయోవృద్ధుల రక్షణకు డీజీపీకి టాస్క వినతి

సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్.

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

వర్తమాన కాల పరిస్థితుల్లో వయో వృద్ధుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రములో నివసిస్తున్న వయో వృద్ధుల రక్షణ కు పటిష్ట వ్యూహం అమలు చేయాలని కోరుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో డీ జీ పి సీ వీ ఆనంద్ కు హైదరాబాద్ లో వినతి పత్రం సమర్పించామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ తెలిపారు. తల్లి దండ్రులు, వయో వృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం లోని సెక్షన్ 21(2)(5) ప్రకారం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధి లో నివసించే వృద్ధుల ఇళ్లను తరుచుగా సందర్శించాలని, వయోధికుల నుండి ఫిర్యాదు లు అందిన వెంటనే సంబందించిన పోలీస్ అధికారులు తక్షణమే స్పందించేలా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరామన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వ నాథము, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, టాస్క బృందంలో ఉన్నారు.

ఎస్ఐఆర్ అవగాహన వాల్ పోస్టర్

ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ప్రభాత వార్త..



కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ ముకేష్ కన్నా ఆధ్వర్యంలో రూపొందించిన ఎస్ఐఆర్ అవగాహన వాల్ పోస్టర్‌ను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రత్యేక ఓటు నమోదుపై కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించేలా వాల్ పోస్టర్ రూపొందించడం అభినందనీయమని కొనియాడారు. ప్రజలందరూ తమ ఓటరు వివరాలను సులభంగా తెలుసుకునేందుకు, ఫోన్ నుండి 1950 నెంబర్‌కు ఖిఱసీఐఖి అని టైప్ చేసి, స్పేస్ ఇచ్చి తమ ఓటర్ ఐడి కార్డు నెంబర్‌ను ఎస్ఎంఎస్ పంపితే వివరాలు వస్తాయని వివరించారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణిశ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, గట్టు సతీష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుమాల రాజ్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దయల శరత్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు దేవనపల్లి రాజేందర్, కార్యదర్శి నాగభూషణం, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పులి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

బీర్ పూర్ వ్యవసాయ అధికారుల ముందస్తు ప్రణాళిక

ఎల్‌నినో గండం నుండి రైతన్నలను కాపాడేందుకు గ్రామ గ్రామాన విస్తృత అవగాహన

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎల్‌నినోఖి గండం నుండి రైతన్నలను కాపాడేందుకు తీసుకుంటున్న ముందస్తు చర్యలు సర్వత్రా ప్రశంసలందుకుంటున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, మారుతున్న వాతావరణ పరిస్థితుల వల్ల రైతాంగం తీవ్ర నష్టాల బారిన పడకుండా మండల వ్యవసాయ అధికారి ఎం.ఏ.ఓ ఎన్ తిరుపతి ఆధ్వర్యంలో ఏ ఈ ఓ లు గ్రామగ్రామాన తిరుగుతూ ఖిఎల్‌నినోఖి ప్రభావం మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతన్నలకు విశేష అవగాహన కల్పిస్తూ నిజమైన మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో ఎక్కువ లాభాలు ఇచ్చే పంటల వైపు రైతులను మళ్లించడంలో అధికారుల కృషి అభినందనీయం. ఇప్పటివరకు తుంగూర్, కోల్వాయి, తాళ్ళ ధర్మారం, గొండుగూడెం తదితర గ్రామాలలో రైతులతో ముఖాముఖి సమావేశాలు ఏర్పాటు చేసి, వాతావరణ సవాళ్లను ఎదుర్కొనే మార్గాలను ఏవో తిరుపతి గారు అత్యంత సులభ శైలిలో వివరించారూ. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పూర్తిగా వరిపైనే ఆధారపడకుండా బావుల్లో ఉన్న నీటి లభ్యతను బట్టి మాత్రమే నాట్లు వేయాలని సూచించారు. మిగిలిన భూమిలో కందులు, పెసర్లు, మినుములు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు (మిల్లెట్స్) మరియు కూరగాయలు సాగు చేయడం ద్వారా లాభాలు పొందవచ్చని వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ, వరికి దీటైన ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టి దీర్ఘకాలిక ఆదాయం పొందాలని రైతుల్లో నమ్మకాన్ని నింపారు. పెరిగిన రసాయన ఎరువుల భారాన్ని తగ్గించుకోవడానికి పీ.ఎస్.బి రైజోబియం, ట్రైకోడెర్మా వంటి జీవ ఎరువులను వినియోగించి భూసారాన్ని కాపాడుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఖిజలసిరిఖితో భూగర్భ జలాల పెంపు: నీటి బొట్టును పొదుపు చేస్తూ ఇంకుడు గుంతలు, రీచార్జ్ పిట్‌లను ఏర్పాటు చేసుకోవాలని, దీనికోసం నీతి వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఈ అవగాహన సదస్సులకు అన్ని గ్రామాల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రైతన్నలు అధికారుల బాధ్యతాయుతమైన పనితీరును కొనియాడారు. ఈ కార్యక్రమాలలో ఏ.ఈ.ఓ లు అయ్యోరి వినోద్, వడ్లూరి శిరీషలతో పాటు గ్రామ సర్పంచులు అర్షకోట రాజగోపాల్ రావు, రంగు లక్ష్మణ్, చల్ల వినోద, పోర్క దీప కల్పన, ఏ.ఏం.సి డైరెక్టర్ జోగిరెడ్డి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని సదస్సును విజయవంతం చేశారు. "రైతులకు ఏ కష్టం రాకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామానికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న బీర్పూర్ వ్యవసాయ అధికారుల పనితీరు ఇతర మండలాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది."

జగిత్యాల వార్త

నూతన స్కాలర్షిప్ విధానంపై నలంద డిగ్రీ విద్యార్థులకు అవగాహన

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



రాష్ట్ర ప్రభుత్వం 2026 27 విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ చెల్లింపు విధానాల్లో తీసుకొచ్చిన నూతన పద్ధతి డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ విధానం పై నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులకు జగిత్యాల జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారి జయరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం మంగళ వారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ నూతన విధానంలో ప్రభుత్వం మొదటి,ద్వితీయ,తృతీయ సంవత్సరం విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు కళాశాలకు కాకుండా నేరుగా విద్యార్థి ఖాతాలోకే రియంబర్స్మెంట్ నిధులను జమ చేస్తుందని, విద్యార్థులు వాటిని కళాశాలలకు చెల్లించాలని సూచించారు. విద్యార్థులు ఈ విధానంలో అప్లై చేసుకోవడానికి ముందు తమ 10వ తరగతి మెమోలో ఉన్న విధంగా ఆధార్ కార్డులో పేరు సరిచూసుకోవాలని అలా లేని పక్షంలో ఆధార్ లో మార్పులు చేసుకోవాలని, అలాగే విద్యార్థికి స్కాలర్షిప్ వచ్చే బ్యాంకు ఎకౌంటుకు ఆధార్ నెంబర్ సీడింగ్ చేయించుకోవాలని సూచించారు. అలా లేని పక్షంలో విద్యార్థులకు స్కాలర్షిప్లు రావని ఇలాంటి సందర్భంలో విద్యార్థులే నష్టపోయి కళాశాలలకు సొంత డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని, అలా కాకుండా ఉండాలంటే విద్యార్థులు త్వరపడి స్కాలర్షిప్ అప్లికేషన్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా అప్లై చేసుకోవాలని, ముందు అప్లై చేసుకున్న విద్యార్థులకు ముందుగా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని, కావున విద్యార్థులు ఆలస్యం చేయకుండా అప్లై చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ పాల్గొన్నారు.

కల్లెడ ప్యాక్స్ లో డబ్ల్యూడీఆర్ఏ చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘ అధ్యక్షులు అన్నమనేని సందీప్ రావు అధ్యక్షతన వేర్ హౌసింగ్ డెవలప్మెంట్ అథారిటీ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షులు అధికారులు,రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర లభించే వరకు గిడ్డంగుల్లో సురక్షి తంగా నిల్వ ఉంచుకునే వెసులుబాటును, వేర్‌హౌస్ రసీదుల ఆధారంగా బ్యాంకుల నుంచి రుణాలు పొందే విధానాలను రైతులకు వివరంగా తెలియజేశారు. పంట కోత సమయంలో తక్కువ ధరకు అమ్ముకోకుండా గిడ్డంగుల సదుపాయాన్ని వినియోగించుకొని ఆర్థికంగా లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిఎం డైరెక్టర్ శ్యామ్ సుందర్, కెడిసిసి జగిత్యాల బ్రాంచ్ మేనేజర్ మార్కండేయ,సహకార సంఘ పాలక వర్గ సభ్యులు,గ్రామ రైతులు,సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అతిథి అధ్యాపక పోస్టుల దరఖాస్తుకు ఆహ్వానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన కంప్యూటర్స్, గణితం సబ్జెక్టుల్లో ఒక్కొక్క అతిథి అధ్యాపకుల నియామకం కోసం అర్హులైన, ఆసక్తి కలిగిన పోస్ట్ గ్రాడ్యుయేట్ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.



ఇందిరా దేవి అన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీలు అయితే 50 శాతం, ఓసీ, బిసిలు అయితే 55 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి ఉండాలన్నారు. నెట్, సెట్, పిహెచ్‌డీలలో ఏదైనా ఒకటి అదనపు అర్హత కలిగి ఉండాలని, ఇంగ్లీష్ మీడియంలో బోధించగలిగే సామర్థం ఉండాలన్నారు. ఒకవేళ పోస్టుకు నెట్, సెట్, పిహెచ్‌డీ అర్హులు అపై చేసుకోకపోతే డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం కలిగిన వారికి మాత్రమే అవకాశం ఇవ్వబడుతుందన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు ఒక సెట్ జిరాక్స్ ప్రతులను జతచేస్తూ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజురాబాద్ లో జూలై 24వ తేది సాయంత్రం 4 గంటల లోపు అందజేయాలని, తేది 27వ రోజున ఉదయం 11 గంటలకు కళాశాలలో డెమో, ఇంటర్వ్యూ నిర్వహిస్తామని, గడువు తేదిలోగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావలెనని ఆమె తెలిపారు.

ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం

హుజురాబాద్ యూనిట్ అధ్యక్షునిగా జయవర్ధన్

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం హుజురాబాద్ అధ్యక్షునిగా గంజి జయవర్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో సంఘ ఎన్నికల కోసం సమావేశం జరిగింది. 21న నామినేషన్లు, 22న ఎన్నికలు జరగాల్సి ఉండేది, కానీ అధ్యక్ష పదవి కోసం గంజి జయవర్ధన్ ఒక్కరే నామినేషన్ వేయడంతో అతడిని ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దొంత శ్రీనివాస్, ఎన్నికల పరిశీలకులు జి. మనోహర్ గౌడ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ పాషా మాట్లాడుతూ హుజురాబాద్ ఉద్యోగుల సంఘం టిఎస్జీఆర్ఈఏ కి ఒక మంచి గుర్తింపు ఉందని అన్నారు. హెల్త్ కార్డులను అందించిన ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన జయవర్ధన్ మాట్లాడుతూ నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రిటైర్ ఉద్యోగులందరికి నా శక్తి వంచన లేకుండా పనులు చేస్తానని, ఏ రిటైర్ ఉద్యోగి కూడా ఇబ్బందులు కలగకుండా నేను ముందుండి మా కార్యవర్గం తో చర్చించి అన్ని పనులు సవ్యంగా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ జాయింట్ సెక్రెటరి వీరస్వామి, అసోసియేట్ అధ్యక్షులు ఇంచార్జీ అధ్యక్షులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య..

.జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని దుర్గ కాలనీ సమీపంలో గల రైల్వే ట్రాక్ పై రైలు కింద పడి పెరిక రాజయ్య (58) అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు రామగుండం ప్రభుత్వ రైల్వే హెడ్ కానిస్టేబుల్ గంగారపు తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు పెరుక రాజయ్య పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిపారు. మృతుడు సుమారు 18 సంవత్సరాలనుండి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కూలగూడెంలో నివాసం ఉంటూ హమాలీ పనిచేసేవాడు. ఒక సంవత్సరం నుండి పక్షవాతంతో బాధపడుచు జమ్మికుంట దుర్గ కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్ పై ఎదో ఎగువ రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. మృతునికి భార్య లక్షి ్మ నలుగురు కూతుర్లు కలరు. శవాన్ని జమ్మికుంట ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.ఈ కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం పరిశోదనా చేయుచున్నారు.

సర్ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయాలి....

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.

వీణవంక, ప్రభాత వార్త:

కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన అత్యంత కీలకమైన సర్ ప్రజాస్వామ్య కార్యక్రమాన్ని పూర్తి చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి అన్నారు .మంగళ వారం వీణవంక మండలములో సర్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి



పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అరుదైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత అన్నారు.ఒక్క అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడటం మనందరి బాధ్యత.ఒక్క అర్హుడైన మిగిలి పోకుండా ఇంటింటికి వెళ్లి ఓటరు వివరాలను పరిశీలించాలన్నారు.ప్రతి బి ఎల్ ఎ,ప్రతి కో ఆర్డినేటర్ తమకు అప్పగించిన బాధ్యతను సేవభావముతముతో పూర్తి చేసి,హుజురాబాద్ నియోజక వర్గములో మీ వంద శాతం పూర్తి చేసేందుకు మొదటి స్థానంలో నిలబెట్టడానికి సంకల్పముతో కృషిచేయాలన్నారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సర్పంచల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, సర్పంచులు చంద్ర మోళి,సీనియర్ నేతలు ఎల్లారెడ్డి,కొండా లు రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, చేవూరి రాజు, పానుగంటి మధుకర్, పల్లెర్ల కిరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్వచర్లలో

పెద్దదేవర (దుర్గమ్మ) కొలుపు జాతర

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గ్రామ దేవత పెద్దదేవర (దుర్గమ్మ) నేటి నుండి రెండు రోజుల కొలుపు జాతరకు గ్రామ ప్రజలు సర్వ సన్నాహాలు చేశారు. ఆషాఢమాసంలో గ్రామదేవతలకు బోనాలు సమర్పించడం తెలంగాణ సంప్రదాయం. ఇందులో భాగంగా కల్వచర్లలోని పోచమ్మగుడి ఆవరణలో నెలకొని ఉన్న పెద్దదేవర అమ్మవారికి తొలిఏకాదశి పండుగకు ముందు ప్రతి ఏటా మొక్కుబడిగా బోనం చెల్లిస్తారు. ఐదేళ్లకొకసారి మాత్రమే దుబ్బుల పూజారులచే రెండు రోజుల పాటు పెద్ద ఎత్తున కొలుపు నిర్వహిస్తారు. గత కొలుపు జరిగి నాలుగేళ్లు కావడంతో ఈ 22, 23వ బుధవారం, గురువారం రోజులలో కొలుపు జాతర నిర్వహించేందుకు గ్రామం లోని ఆయా కులసంఘ ప్రతినిధులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ జాతర ఖర్చును అమ్మవారి భక్తులైన సుమారు 300 కుటుంబాలు భరిస్తున్నాయి. జాతర రెండో రోజు గురువారం అమ్మవారిని దర్శించుకుని గ్రామంలో సుఖ సంతోషాలు, ఆరోగ్యం, మంచి వర్షాలు, పంటలు బాగా పండాలని, ఎటువంటి రోగాలు, ఆపదలు రాకుండా చూడాలని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం అమ్మవారికి బలిచ్చిన మేక రక్తంతో తడిపిన జొన్న ఘట్క సర్వును స్వీకరించి ప్రతి ఇంటి ఆవరణలో చల్లుతారు. చివరగా అమ్మవారికి మేకలను కోసి ఇంటిల్లిపాది కలిసి భోజనం చేయడంతో కొలుపు ముగుస్తుంది. ఈ కొలుపు జాతరలో మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ, ముదిరాజు, యాదవ, మాదిగ, మాల, రజక, కుర్మ, మేరు, మంగలి, కుమ్మరి, మేదరి తదితర కులాల వారు అందరూ సంయుక్తంగా పాల్గొని గ్రామ ఐక్యతను చాటనున్నారు. కావున కల్వచర్ల గ్రామస్తులు, దుర్గమ్మ (పెద్దదేవర) భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని గ్రామ కుల సంఘ ప్రతినిధులు కోరారు.

సువర్ణ వనమాల కు ఘనంగా వీడ్కోలు

హాజరైన మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు

మంథని ప్రభాతవార్త:::

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాద రావు సోదరి, మంథని మాజీ సర్పంచ్ సువర్ణ చంటయ్య సతీమణి సువర్ణ వనమాల (91) అంతక్రియలు మంగళవారం మంథని గోదావరి తీరంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్థానిక రావులచెరువు కట్ట వీధి నుండి అశ్రునయనాల మధ్య వనమాల పార్థివదేహాన్ని తీసుకెళ్లారు. అనంతరం గోదావరి తీరంలో కుటుంబ సభ్యులు వనమాల అంతక్రియలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రామగుండం మేయర్, మహంకాళి స్వామి,మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ నివాళులర్పించారు.

కరీంనగర్ వార్త



ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్‌గా శంకర్

మానకొండూర్, ప్రభాతవార్త



తెలంగాణ ఎస్సీ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా మానకొండూర్ మండలం రంగంపేట గ్రామానికి చెందిన విలేఖరి రాపాక శంకర్ నియామకమయ్యారు.ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న నియామక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గంగన్న మాట్లాడుతూ.. నూతనంగా నియమితులైన జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా మహాసభను నిర్వహించనున్నట్లు తెలిపారు.మహాసభలోనే నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల హక్కుల సాధన,జాతి ఆత్మగౌరవం కోసం సభ్యులందరూ విభేదాలను వీడి, ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షుడు గంగన్నకు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీచైతన్యలో ఈ ఈ ఎస్ డి పి

ఆటోక్యాడ్, ఈ మెన్స్ ఎన్ ఎక్స్ పై శిక్షణ.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎం డి కాలనీ లో గల శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల , అటానమస్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సి ఐ టి డి, ఎం ఎస్ ఎం ఈ ఎక్సెలెన్స్ సెంటర్ కరీంనగర్ సహకారంతో నిర్వహిస్తున్న నాలుగు వారాల ఈ ఈ ఎస్ డి పి ఆటో క్యాడ్, ఈ మెన్స్ ఎన్ ఎక్స్ శిక్షణ కార్యక్రమం జూలై 13 .2026 నుండి ఆగస్టు 14. 2026 వరకు నిర్వహించబడు తుంది. ఇది ముఖ్యంగా మెకానికల్ ఇంజనీరింగ్ మూడవ, నాలుగవ సంవత్సరం విద్యార్థుల కోసం రూపొందించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన ఎం ఎస్ ఎం ఈ, సిఐటిడి ఇంచార్జ్ రామ్మోహన్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ టెక్నికల్ డ్రాయింగ్స్ సి మెన్స్ డ్ ఎన్ ఎక్స్ ద్వారా త్రీడీ మోడలింగ్ అసెంబ్లీ డిజైన్ పరిశ్రమల్లో ఉపయోగించే ఆధునిక డిజైన్ పద్ధతులు పరిశ్రమలకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలు గురించి విద్యార్థులకు సమగ్ర విజ్ఞానాన్ని అందజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ శిక్షణ విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ కూడా అందజేయ బడుతుందన్నారు. మెకానికల్ విభాగపతి డాక్టర్ సిహెచ్ శశికాంత్ మాట్లాడుతూ ఈ శిక్షణను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కొత్త కొత్త నైపుణ్యాలను నేర్చుకొని తమ భవిష్యత్తును మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెకానికల్ విద్యార్థులతో పాటు అధ్యాపకులు, ఇతర డిపార్ట్మెంట్ల విభాగాదిపతులు తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం.....

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్తరఫ్ చేసి నీట్ ను రద్దు చేయాలి.....

సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

ఢిల్లీలో నిరసనకారులపై లాఠీచార్జి, దౌర్జన్య కాండను నిరసిస్తూ జమ్మికుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు ప్రయోగించి, లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ తన కేబినెట్‌లోని మంత్రిని కూడా రాజీనామా చేయించలేని దుస్థితిలో ప్రధానమంత్రి ఉన్నారని విమర్శించారు. పేపర్ లీకేజీల వల్ల 21 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని, ప్రాణాలు కోల్పోయినా కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయాలు చేసే బీజేపీ నాయకులు ప్రశ్న పత్రాల లీకేజీలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.రాష్ట్రాల హక్కులను దెబ్బతీస్తున్న ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు పేపర్ లీకేజీలపై విద్యార్థుల భవిష్యత్తుపై ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. గాయపడిన విద్యార్థి, నిరుద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ కుంభకోణంపై దేశవ్యాప్తంగా చెలరేగిన విద్యార్థి, యువజన ఉద్యమం చారిత్రాత్మకమైనదన్నారు.విద్యార్థుల ప్రవాహాన్ని అడ్డుకోవడానికి మోదీ-అమిత్ షా ప్రభుత్వం తీవ్ర నిర్బంధాలకు పాల్పడిందన్నారు.అనేక లోకల్ రైళ్లను రద్దు చేసిందనీ జంతర్ మంతర్ పరిసర ప్రాంతాలను దిగ్బంధం చేసిందన్నారు. ఢిల్లీని పోలీసు శిబిరంగా మార్చిందన్నారు. అయినప్పటికీ అన్ని నిర్బంధాలను ఛేదించి వేలాది మంది విద్యార్థులు పార్లమెంట్ స్ట్రీట్‌కు చేరుకుని తమ నిరసనను విజయవంతంగా నిర్వహించారన్నారు. లాఠీలు, బారికేడ్లు, టియర్ గ్యాస్ ప్రజా ఉద్యమాలను ఆపలేవని దేశ యువత నిరూపించిందన్నారు.ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఢిల్లీకి రావడం మోదీ ప్రభుత్వంపై దేశ యువతలో తీవ్రమైన వ్యతిరేకతకు నిదర్శనమన్నారు.ఈ ప్రజాగ్రహాన్ని ఆత్మపరిశీలన చేసుకుని విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, బిజెపి ఫాసిస్టు పాలనకు తగినట్టుగా పోలీసు దమనకాండకు పాల్పడిందన్నారు. నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులపై కూడా లాఠీచార్జి చేసి టియర్ గ్యాస్ ప్రయోగించడం అత్యంత క్రూరమైన, అమానవీయమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కుపై జరిగిన ఈ దాడిని దేశ ప్రజలు ఎన్నటికీ క్షమించరన్నారు.లాఠీలు, టియర్ గ్యాస్, అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో దేశ యువతను భయపెట్ట వచ్చని మోదీ ప్రభుత్వం భ్రమపడుతోందనీ ఫాసిస్టు నిర్బంధాలతో విద్యార్థి, యువజన ఉద్యమాలను అణచివేయడం ఎవరి తరం కాదనీ ఎంత దమనకాండ పెరిగితే అంత తీవ్రంగా ప్రజా ఉద్యమాలు విస్తరిస్తాయన్నారు. నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. విద్యార్థులపై జరిగిన నిరంకుశ దమనకాండకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పోలీసు బూట్ల కింద నలిపివేసే ప్రతి ప్రయత్నాన్ని దేశ ప్రజలు, విద్యార్థులు, యువజనులు ఐక్యంగా తిప్పికొడతారన్నారు. సిపిఎం పార్టీ విద్యార్థులు, యువజనుల న్యాయమైన ఉద్యమానికి తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల శక్తులన్నీ విద్యార్థుల ఉద్యమానికి అండగా నిలబడి ఫాసిస్టు దమనకాండను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, గడ్డం శోభన్, మారేపల్లి కిరణ్, సిరికొండ పోచయ్య, వేషాల రమేష్, పుల్ల కరుణాకర్, నిమ్మల నాగరాజు, పుల్ల నరేష్, నిమ్మల నాగరాజు, కేసాని రమేష్, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి

స్వప్న సదానందం జన్మదిన వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త

;జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలను మంగళవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ... రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ సహకారంతో ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద రెండవ వ్యవసాయ మార్కెట్ గా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా రైతులకు సేవ చేసే అదృష్టం దక్కడం ఆనందంగా ఉందన్నారు. తన భర్త సదానందం 22 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అందుకు గుర్తింపుగా తమకు మార్కెట్ చైర్పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపించిన మార్కెట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం మార్కెట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ... మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో చైర్ పర్సన్ చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేసి రైతులకు, ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షి స్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ సహాయ కార్యదర్శి రాజా, సూపర్వైజర్స్ బాబా, సురేందర్, అరుణ్, ప్రదీప్, శంకర్ రెడ్డి, వీరన్న, సంపత్, గట్టయ్య తదితరులు



మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం

మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రం

అందించిన 5వ వార్డు ప్రజలు...

జమ్మికుంట టౌన్ ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు ప్రజలు తమ వార్డులో మిషన్ భగీరథ పైప్ లైన్ వేయించాలని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ని మర్యాదపూర్వకంగా కలిసి 5వ వార్డులోని కొన్ని గృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ వేయలేదని వారి నివాస గృహాలకు మిషన్ భగీరథ పైపులైన్ వేయించాలని వినతి పత్రం అందజేశారు. సమస్య పట్ల మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలోని మిర్జిడు గ్రామాలు కొత్తపల్లి లో అమృత్ స్కీమ్ ద్వారా నీటి సరఫరా కోసం పైప్ లైన్ వేస్తున్నారని అలాగే మీ నివాస గృహాలకు పైప్ లైన్ వచ్చేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాట్ల అవినాష్, రమేష్,కాళోజీ లక్ష్మ ణ్, రమేష్,సంజీవ్, శ్రీనివాస్, ప్రణీత పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



బాలవికాస,ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ

హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.....

ప్రతి ఒక్కరూ వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి.....

ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ,జమ్మికుంట ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని



ఆబాది జమ్మికుంటలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదిత్యఅమృత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ ఆకుల శ్రీనివాస్, మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆధునిక జీవనశైలి కారణంగా పెరుగుతున్న మానసిక ఒత్తిడి గుండె జబ్బులు, క్యాన్సర్, బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.శిబిరంలో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ 13వ వార్డు సభ్యులు ఎగిత సుజాతఅశోక్, 14వ వార్డు సభ్యులు మైసా శిరీషరవి, బాలవికాస సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్ ఆసియా, ఆదిత్య మరియు అమృత హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క దేవేందర్ రెడ్డి రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పాతర్లపల్లిలో ఘనంగా భూ భారతి

రీ సర్వే అవగాహన సదస్సు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఇల్లందకుంట మండల పరిధిలోని పాతర్లపల్లి గ్రామంలో మంగళవారం స్థానిక గ్రామ సర్పంచ్ బైరెడ్డి వెంకటరమణ రెడ్డి అధ్యక్షతన భూ భారతి రీ సర్వే పై గ్రామసభ, ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టే భూ రీసర్వే ద్వారా సరిహద్దు తగాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పారదర్శక భూ రికార్డుల ప్రక్షాళనతో ప్రతి రైతుకూ తమ భూములపై స్పష్టమైన హక్కులు అందుతాయని అధికారులు తెలిపారు. సర్వే ప్రక్రియకు రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరుతూ, అనంతరం వారి సందేహాలను అధికారులతో చర్చించి నివృత్తి చేశారు. ఈ సదస్సులో అడిషనల్ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, ఏడీ, ఎంపీడీఓ, ఎంఆర్ఓ, వ్యవసాయ అధికారి, సర్వేయర్లు, జీపీఓ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ చల్లూరి కుమార్, వార్డు సభ్యులు కోడం నవీన్, మొగిలి, రోహిణి, అఖిల లతో పాటు గ్రామ రైతులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు.



క్షయవ్యాధి నిర్మూలనపై అవగాహన కల్పించాలి

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త



క్షయ వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ డా.బ్లెస్సీ ఈస్టర్, జిల్లా ఎన్‌టీఈపీ ప్రోగ్రామ్ అధికారి డా.అరుణ్‌జోషి అన్నారు. మంగళవారం నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై సమావేశం ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులతో పాటు కళాశాలలోని అన్నీ విభాగాల అధిపతులు హాజరయ్యారు. ఈ సమావేశంలో టి.బి. ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ విద్యార్థులను నిక్షయ్ మిత్రలుగా నియమించి నిక్షయ్ మిత్ర మొబైల్ యాప్ ద్వారా ప్రతి పదిమంది టి.బి రోగులకు ఒక నిక్షయ్ మిత్ర చొప్పున అవగాహన కల్పించాలని నిర్ణయించారు. సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్‌ని కళాశాలలో ఒక మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ఏర్పాటు చేయవల్సిందిగా కోరారు. దానికి వారు సానుకూలంగా స్పందించారు. త్వరగా వ్యాధిని గుర్తించండి త్వరగా చికిత్స పొందండి అనే నినాదంతో సమావేశాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల ఇంచార్జ్ సూపరింటెండెంట్ డా.దామోదరీబాయి, వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీదేవి, డా. పూనమ్ కుమార్‌జా,డా.చంద్ర శేఖర్, డా.సుజాత, డా. ఉషారాణి, డా. ఉమర్ పాష, యన్.పద్మ జా, టి.విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాలతో చలగాటం సరికాదు

నర్సంపేట, జులై 21, ప్రభాతవార్త

జయముఖి ఇంజనీరింగ్ యాజమాన్యం విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడటం సరికాదని బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. మంగళవారం జయముఖి ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు గత రెండు నెలలుగా ప్రాక్టికల్స్, సెమిస్టర్లు నిర్వహించకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారధి, పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్ లు కాలేజీ ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను కలిసి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ఫీజులు దండుకొని పరీక్షలు నిర్వహించకపోవడం చాలా దుర్మార్గమని కాలేజీ యజమాన్యం వారి అంతర్గత సమస్యలను విద్యార్థులపై చూపించడం వారిని అయోమయానికి గురి చేయడం యాజమాన్యం హేయమైన చర్య అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు ఉన్నత విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ జయముఖి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థుల పరీక్షలు నిర్వహించాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అదేవిధంగా స్థానిక నర్సంపేట ఎమ్మెల్యే కూడా విద్యార్థుల పరీక్షల పట్ల చొరవ తీసుకోవాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం మరియు విద్యార్థి సంఘాలతో కలిసి 23వ తేదీన విద్యార్థులతో నర్సంపేటలోని వరంగల్ రోడ్ లో గల అమరవీరుల స్థూపం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారధి, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, బీసీ నాయకులు గట్ల నర్సింహారాములు బీసీ సంఘం నాయకులు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



అభివృద్ధి, సంక్షేమానికి, చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, జులై 21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు చిరునామా కాంగ్రెస్ ప్రభుత్వమని భావించి తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆసరవెల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజ్మీర వీరన్న ధరావత్ పూర్ణచందర్ లు కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి మాలోత్ మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో



చేరారు వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. మాట తప్పని మనుమతిప్పని ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్. ఓరుగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26కింద లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా చేపట్టి ఈనెల 24లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీకాన్ఫెరెన్స్ హాల్‌లో ఎస్సీ యాక్షన్‌ప్లాన్ 2025-26అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26కింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఎస్సీ జనాభా ప్రాతిపదికగా మూడు కేటగిరీల వారీగా మండలాలు, మున్సిపాలిటీలకు కేటాయించినట్లు తెలిపారు.ఆయా కేటగిరీలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, ప్రభుత్వం జారీచేసిన



మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా ఎంపిక ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అన్ని మండలాలు, మున్సిపాలిటీలు తమకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తిచేసి తుది జాబితాను ఈనెల24(శుక్రవారం)లోపు ఖరారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన గడువు నిర్దేశించారు.బ్యాంకర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీసీయాక్షన్ ప్లాన్ కింద ఎంపికైన లబ్ధిదారులు రుణాల మంజూరు, బ్యాంకుఖాతాలు, డాక్యుమెంటేషన్ ఇతర బ్యాంకింగ్ సేవలకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, దరఖాస్తుల పరిశీలనను వేగవంతంచేసి ప్రభుత్వ లక్ష్యాలసాధనకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి, నిర్ణీత గడువులోపు లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26ను విజయవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లాషెడ్యూల్డ్ కులాల సేవాసహకార అభివృద్ధి సంస్థ లిమిటెడ్ జనగామ కార్యనిర్వాహక సంచాలకులు, అన్నిమండలాల ఎంపీడీఓలు, మున్సిపాలిటీల కమిషనర్లు అలాగే బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏబీవీ డిగ్రీకళాశాలలో గెస్ట్‌ఫ్యాకల్టీ పోస్టులభర్తీకి నోటిఫికేషన్

- ఈనెల 24వరకు దరఖాస్తుల స్వీకరణ

- 25న ఇంటర్వ్యూలు

- కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్

జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో 2026-27విద్యాసంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ (అతిథి అధ్యాపకుల) పోస్టులభర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. ఉన్నత విద్యాశాఖ ఆదేశాలమేరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత పీజీకోర్సులో కనీసం 55శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు 50శాతం మార్కులు ఉంటే సరిపోతుందని పేర్కొన్నారు. ఎన్ఇటి, ఎస్ఇటి, పీహెచ్‌డీ అర్హతలు కలిగినవారికి తొలిప్రాధాన్యత ఇవ్వనున్నట్లు వెల్లడించారు.కళాశాలలో బీఎఫ్ఎస్ఐ (పీజీ.ఎం.కాం)-1, కంప్యూటర్‌సైన్స్ అండ్ అప్లికేషన్స్ -2, ఇంగ్లీష్-2, హెల్త్‌కేర్-1 (పీజీ మైక్రోబయాలజీ/జంతుశాస్త్రం), హిస్టరీ-1, పొలిటికల్‌సైన్స్-1, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, తెలుగు-1 పోస్టులు ఖాళీగాఉన్నాయని తెలిపారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 24న సాయంత్రం 4గంటలలోపు కళాశాల కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈనెల 25న శనివారం ఉదయం 11 గంటలకు కళాశాల ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మరిన్నివివరాల కోసం 9959151051 నంబర్ లేదా ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయాన్ని సంప్రదించాలని ప్రిన్సిపాల్ ప్రకటన ద్వారా కోరారు.

ప్లాస్టిక్‌రహిత జనగామకు బతుకమ్మకుంట నుంచి శ్రీకారం

- వాయిస్ ఆఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన

జనగామ టౌన్, జూలై 21 ప్రభాతవార్త :

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రజలను చైతన్యపరిచే లక్ష్యంతో జనగామ జిల్లాకేంద్రంలోని దుర్గమ్మగుడి సమీపంలోని బతుకమ్మకుంట వద్ద మంగళవారం వాయిస్ ఆఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ప్లాస్టిక్‌రహిత బతుకమ్మకుంట - ప్లాస్టిక్ రహిత జనగామ" అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ ఫౌండేషన్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజుమాట్లాడుతూ బతుకమ్మకుంట ప్రాంతంనుంచే ప్లాస్టిక్‌రహిత జనగామ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం జనగామ పట్టణమంతా విస్తరించి ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించాలని ఆకాంక్షించారు. ప్రజలు కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు కొనుగోలుచేసే సమయంలో ప్లాస్టిక్ కవర్లకు బదులుగా వస్త్రంతో తయారుచేసిన క్లాత్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్,నారోజు రామేశ్వరచారి, బతుకమ్మ కుంట వాకర్స్ సభ్యులు, వాయిస్ ఆఫ్ ఫౌండేషన్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



సైనిక్ స్కూల్ లో రీట్రైనింగ్ రోబోటిక్స్ వర్క్‌షాప్ విజయవంతం

చొప్పదండి,ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా లోని సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్,రుక్మాపూర్ లో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ ఆధ్వర్యంలో, ఎ ఎం డి సహకారంతో ఒకరోజు ప్రాక్టికల్ రోబోటిక్స్ రీట్రైనింగ్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో 42 విద్యార్థులు పాల్గొన్నారు. గతంలో నేర్చుకున్న రోబోటిక్స్ అంశాలను మరోసారి ప్రాక్టికల్‌గా గుర్తు చేస్తూ, ఎలక్ట్రానిక్స్, సెన్సర్లు, మోటార్లు, సర్క్యూట్ బిల్డింగ్, రోబోటిక్ పార్ట్స్ వినియోగం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించారు.విద్యార్థులు స్వయంగా సర్క్యూట్లు తయారు చేయడం, రోబోటిక్ మోడళ్లను రూపొందించడం, వివిధ యాక్టివిటీల్లో



పాల్గొనడం ద్వారా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపర్చుకున్నారు. వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా విద్యార్థులకు పాల్గొన్న ధ్రువపత్రాలు అందజేయగా, పాఠశాలలో రోబోటిక్స్ కార్యకలాపాలు నిరంతరం కొనసాగేందుకు రోబోటిక్స్ ప్రాక్టీస్ కిట్‌ను పాఠశాల యాజమాన్యానికి, అలాగే ఎంపిక చేసిన రోబోటిక్స్ క్లబ్ సభ్యులకు ఎసెన్షియల్స్ ఆఫ్ రోబోటిక్స్ పుస్తకాలను అందజేశారు. సంస్థకు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడెమిక్స్ (ఆర్ ఐ ఎ) కార్యక్రమం ఇప్పటికే తెలంగాణలోని అన్ని 33 జిల్లాలకు చేరుకుని లక్షకు పైగా విద్యార్థులకు ప్రాక్టికల్ రోబోటిక్స్ శిక్షణ అందించింది. అకాడమీ ఆధ్వర్యంలో సోహం లీడర్‌షిప్ ప్రోగ్రామ్ (ఎస్ ఎల్ పి), సోహం యోగా, సోహం సుస్వర వంటి కార్యక్రమాలు కూడా విజయవంతంగా కొనసాగుతున్నా యన్నారు.ఈ కార్యక్రమంలో సైనిక్ స్కూల్ డైరెక్టర్ కర్నల్ రాజా దత్త, వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్, ప్రమోద్ రాజ్, పాఠశాల రోబోటిక్స్ ఇంచార్జి ఆడెపు మహేష్ కుమార్ లు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



చొప్పదండి విండో వైస్ చైర్మన్ గా చందు

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షులుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ను నియమిస్తూ వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. చందు చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గా సేవలు అందిస్తున్నారూ. తన నియామకానికి సహకరించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి కి చందు కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తమ సహకార సంఘం గా తీర్చి దిద్దుత

బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ సింగిల్ విండో

నూతన చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ను ఆదర్శ సహకార సంఘం గా తీర్చిదిద్దుతామని నూతన ఫాక్స్ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సింగిల్ విండో కార్యాలయంలో శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధి తో పాటు వారి అభిప్రాయాలను తీసుకుని రైతాంగ శ్రేయస్సు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. దేశం లోనే ప్రఖ్యాతిగాంచిన చొప్పదండి సహకార సంఘం ను గత పాలకవర్గాల సహకారం తో అన్ని రంగాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారం తో తీర్చి దిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తానని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నిజానపురం చందు, డైరెక్టర్ లు కొట్టె చందు, మున్సిపల్ చైర్ పర్సన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ లు కొట్టె సునీత అశోక్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సి ఇ ఒ కళ్యాం తిరుపతి రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

వర్షాలు కురవాలని కొండగట్టు అంజన్న ఆలయంలో వరుణ జపం - వరుణ యాగం

మల్యాల,/ ప్రభాతవార్త



ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ, దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం ఉదయం స్థానాచారి కపిందర్, ప్రధాన అర్చకులు రామకృష్ణ, ఉప ప్రధాన అర్చక చిరంజీవి ,మారుతి ప్రసాద్, చిన్న రాము వేద పండితులు రాజేశ్వర శర్మ ,పెద్దన్న శర్మ ,తేజ శర్మ ఆధ్వర్యంలో వరుణ జపం, వరుణ యాగం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారికి విశేష అభిషేకం నిర్వహించారు, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు అనుకూలంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఈ సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య వరుణ జపం, వరుణ యాగాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి అంజనారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి హరిహరనాథ్, కార్యాలయ సూపరింటెండెంట్లు సునీల్, చంద్రశేఖర్‌తో పాటు ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు నిధుల మంజూరికై ఎమ్మెల్యేకు వినతి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల గ్రామ పంచాయతీ నుండి పెగడపల్లి వెళ్లే దారిలోని బస్టాండు నుండి ఎల్లమ్మ గుడి వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిత్యం వాహన రద్దీతో ఉంటుందని ఈ రోడ్డు పూర్తిగా వర్షాలకు దెబ్బతిని రాకపోకలకు రవాణాకు ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని మల్యాల ఉపసర్పంచ్ కటకం వినయ్ కుమార్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు వివరించారు, ఇందుకోసం సుమారు రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం చేపట్టడానికి సుమారు 60 లక్షల అంచనా అవుతుందని, రోడ్డు నిర్మాణానికి గాను నిధులు మంజూరు చేయాల్సిందిగా ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు, ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దొంగ ఆనంద రెడ్డి, కోరేపు వెంకటేష్, కిషన్ రెడ్డి, లక్ష్మణ చారి పాల్గొన్నారు

తీవ్ర వర్షాభావ పరిస్థితులు రైతులు వరి నాట్లు వేయొద్దు

ఆరుతడి పంటలు వేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి రైతు వేదికలో జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ ప్రియదర్శిని రైతు నేస్తం కార్యక్రమం ఎల్నినో ప్రభావం వాతావరణం వర్షపాతం పరిస్థితి ప్రత్యక్ష ప్రసారం బుధవారం సమావేశంకు హాజరు అయ్యారు. తర్వాత రైతులను ఉద్దేశించి జిల్లా వ్యవసాయ అధికారిని జె. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన మండలంలో తక్కువ వర్షపాతం నమోదు అయినదని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు నాట్లు వేసుకుంటున్నారు కానీ ఈ వర్షపాతం వరి సాగుకు సరిపోదు కావున రైతులు గమనించి వరి సాగు తక్కువగా చేసుకోవాలని వరినాట్లు కాకుండా ఆరుతడి పంటల వైపు వెళ్లాలని తెలిపారు. నీరు తక్కువగా అవసర మయ్యే పంటలు అయినట్టి అపరాలు పెసర, కంది, నూనెగింజ పంటలు, కూరగాయలు లాంటి ఆరుతడి పంటలు వరి పంటకు బదులు గా ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని తెలిపా రు. మండలం లోని విత్తన ఎరువుల డీలర్ల గోదాంలో తనిఖీ చేయడం జరిగినది. డీలర్లు రైతులకు సరిపడా యూరియా అందుబా ాటులో ఉంచాలని తెలిపారు. సమావేశంలో ఎ డి ఎ చొప్పదండి. ప్రియద ర్శిని, మండల వ్యవసాయ అధికారి మమత, ఎ ఇ ఒ లు రమ్య జోత్స్నా, సంపత్ , అధికారులు, రైతులు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వెధిరలలో, ఐ క్యాంపు నిర్వహణ

రామడుగు, ప్రభాతవార్త :

అంతర్జాతీయ సేవా సంస్థ లైన్స్ క్లబ్ రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటిఆస్పత్రి సహకారంతో వేదిరలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని రీజియన్ టు చైర్మన్ ఆర్ ఎస్ పి రెడ్డి క్లబ్ నిర్వాహకులను అభినందించారు మంగళవారం రామడుగు మండలం వెదిర గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 40 మంది పాల్గొనగా 18 మందికి కంటిశస్త్ర చికిత్సలు అవసరం ఉన్నందున సాయంత్రం వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు బుధవారం వారికి కంటి



ఆపరేషన్ నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ బొంతల ప్రభాకర్ గారు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బండ కిషన్ రెడ్డి, వేల్పుల బాలకృష్ణ రావు, రీజియన్ టు కార్యదర్శి ఫా స్ట్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, క్లబ్ సభ్యులు రాళ్ల బండి గోపాలరెడ్డి, గుండేటి రామచంద్రం, వేముల మహిపాల్ రెడ్డి, దువ్వంతుల మునీందర్ రెడ్డి, పాల్గొన్నారు

విధులు గాలికి..
విద్యార్థులు అంగన్‌వాడీకి

శిక్షణకు పోయిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

మరో ఉపాధ్యాయుడు కేటాయించడంలో ఏంఈవో నిరక్ష్యం

సీఆర్‌పీ వెళ్లిన బడిని పట్టించుకోని వైనం

గ్రామస్తుల ఫిర్యాదుతో వెలుగులోకి

రాజన్నగొల్లపల్లిలో ఘటన

జిల్లా కలెక్టర్ స్పందించాలని వేడుకోలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

సర్కారు బడులను బలోపేతం చేయాలని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు, అధికారులు అచరణలో చూపడంలేదు. సర్కారు బడిని నమ్మి తల్లిదండ్రులు విద్యార్థులను పంపితే పత్తాలేకుండా ఉపాధ్యాయుడు సిబ్బంది పోయిన పర్యవేక్షి చే నాధుడే కరువయ్యారు. రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ గొల్లపల్లి ప్రాథమిక పాఠశాలలో రెండు రోజులుగా ఉపాధ్యాయుడు శిక్షణ తరగతులకు వెళ్లాడు. ఆ పాఠశాలలో విద్యభ్యాసం నేర్పించేందుకు మరో టీచర్‌ను కేటాయించకపోవడంతో విద్యార్థులు అంగన్‌వాడీ కేంద్రంలో అడుకునే పరిస్థితి నెలకొంది. ఈపాఠశాలలో ఏడుగురు విద్యార్థులు హాజరు పట్టికలో ఉండగా మూడో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు అక్క తమ్ముడు లాస్య, ప్రేమ్‌కుమార్ పాఠశాలకు హాజరవుతున్నారు. ఇక్కడ విధులు నిర్వహించే ఉపాధ్యాయుడు శ్రీకాంత్ మూడు రోజుల శిక్షణలో భాగంగా మండల కేంద్రానికి వెళ్లిపోగా, పాఠశాలకు హాజరైన ఇద్దరు విద్యార్థులకు చదువు చెప్పడం దేవుడెరుగు కానీ వారి బాధ్యతను చూసుకోనే వారే కరువయ్యారు. సోమవారం పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయుడు లేకపోవడంతో అంగన్‌వాడీలో ఉంటూ తిరిగి వెళ్లిపోయారు. మంగళవారం సైతం అదే విధంగా పాఠశాలకు వచ్చిన పీఆర్సీ రాజేశ్వర్‌రావు ఎఫ్‌ఆర్‌ఎఫ్ తీసుకుని పత్తలేకుండా వెళ్లిపోయాడు. వీరికి మధ్యాహ్న భోజనం పెట్టకపోవడంతో పాటు చదువు చెప్పకుండా నిరక్ష ్యంగా వెళ్లిపోయారు. అంగన్‌వాడీ టీచర్ సైతం బీఎల్వో మిటింగ్‌కు వెళ్లిపోగా ఆయానే విద్యార్థులను చూసుకుంటుంది. బాధ్యత లేకుండా వెళ్లిపోతే విద్యార్థులకు ఏమైనా జరిగితే బాధ్యులేవరని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై ఏంఈవో మురళినాయక్‌ను వివరణ కోరగా అప్పుడు స్పందించి పత్తలేకుండా పోయిన రాజేశ్వర్‌రావును పిలిచి స్కూల్‌కు పంపించాడు. విద్యార్థుల భద్రతతో పాటు విద్యబుద్ధులు నేర్పిస్తారనే నమ్మకంతో తల్లిదండ్రులు సర్కారు పాఠశాలకు పంపిస్తే టీచర్ వదిలి వెళ్లిపోవడంపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల పట్ల విధుల్లో నిరక్ష ్యంగా వ్యవహిస్తున్న ఏంఈవోతో పాటు ఉపాధ్యాయుడు, సీఆర్‌పీలపై జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి / ప్రభాతవార్త

ప్రజా ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు,చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ 45 మంది లబ్ధిదారులకు 12 లక్షల 59 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చందుర్తి మండలం దేవుని తండాకు పలువురు బిజెపి, బీ ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యంతో ముందుకు తీసుకెళ్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే ఐదు గ్యారెంటీలను అమలు చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఓసీలలోని పేదలకు కూడా సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని విప్ పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.14,600 కోట్లకు పైగా వ్యయం చేస్తోందన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి 22 లక్షలకుపైగా రైతు కుటుంబాలకు ఊరట కల్పించామని చెప్పారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతోందని, మొదటి దశలో 3,500 ఇళ్లు, రెండో దశలో మరో 2,000 ఇళ్ల మంజూరు చేసినట్లు తెలిపారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని భారీ అప్పుల్లోకి నెట్టిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఆపకుండా కొనసాగిస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని, వేములవాడ నియోజకవర్గానికి కూడా అలాంటి పాఠశాల మంజూరై నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు గుర్తుచేశారు..వైద్య రంగంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా గతంతో పోలిస్తే రెండింతలకుపైగా ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఎల్‌ఓసీ ద్వారా పేదలకు నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆస్పత్రులతో పాటు కొత్తగా ప్రారంభమవుతున్న టిమ్స్ ఆస్పత్రుల్లోనూ ఉచిత చికిత్స అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు.రాష్ట్రంలో రోడ్లు, వంతెనలు, విద్య, వైద్యం, ఆధ్యాత్మిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందని చెప్పారు. రాజన్న ఆలయంతో పాటు పలు దేవాలయాల అభివృద్ధికి భారీ నిధులు వెచ్చిస్తున్నామని, హైదరాబాద్‌లో మూసీ నది ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు.వేములవాడ,చందుర్తి,కోరుట్ల రహదారి విస్తరణతో పాటు ప్రాంతీయ అభివృద్ధికి భారీ నిధులు మంజూరయ్యాయని, చందుర్తి మండల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాబోయే రోజుల్లో కూడా మండలానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని విప్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి స్థానిక సర్పంచ్ పులి సత్యం నాయకులు చింతపంటి రామస్వామి, గసిగంటి ప్రభాకర్, బాణాల రవీందర్ రెడ్డి, పుల్కం మోహన్, దూది శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలి
తహసిల్దార్ భూపతి

చందుర్తి/ ప్రభాతవార్త

ఎస్ఐఆర్ ప్రక్రియను 100!! పూర్తి చేయాలని చందుర్తి తాసిల్దార్ భూపతి అన్నారు,చందుర్తి రైతు వేదికలో ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పై మంగళవారం చందుర్తి, రుద్రంగి మండల బి ఎల్ ఓ ల కు, సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ బి ఎల్ వో లు రెండు, మూడు రోజుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు, మాస్టర్ ట్రైనర్, శ్రీధర్ ఎస్ఐఆర్ ప్రక్రియ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు, బి ఎల్ వో ల సందేహాలను నివృత్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు శ్రీనివాస్, మహేందర్ అన్ని గ్రామాల జిపిఓలు, బిఎల్వోలు పాల్గొన్నారు.



వేములవాడ వార్త

కనగర్తికి నూతన సబ్‌స్టేషన్ కు స్థలం కేటాయించాలి
తహసిల్దార్ కు వినతి

ప్రభాత వార్త కోనరావుపేట

కనగర్తి గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం 20 గుంటల ప్రభుత్వ స్థలం గుర్తించి ఇవ్వాలని కోరుతూ గ్రామస్తులు తాసిల్దార్



వరలక్షి ్మకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ స్వామి దాస్ మాట్లాడుతూ కనగర్తి గ్రామంలో 2300 ఎకరాల సాగు భూమి ఉందని, రైతులు ప్రతిరోజు కరెంట్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిజామాబాద్ సబ్‌స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా కావడంతో తరచుగా అంతరాయం ఏర్పడుతుందన్నారు. అధిక లోడ్ కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు, వ్యవసాయ పంపుసెట్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోతున్నాయని వాపోయారు వెంటనే సబ్ స్టేషన్ స్థలం కేటాయించాలని కోరారు ఆయన వెంట సింగిల్ విండో వైస్ చైర్మన్ భూమ్ రెడ్డి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

తారుమారు.. తీర్మానం..!

లేనివారి సంతకాలతో పోర్జరీతేదీలు మార్చి తీర్మానం

మహిళా సంఘం నిధుల వ్యవహారంలో కొత్త ట్విస్ట్!!

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని ధర్మారం గ్రామ మహిళా సంఘం నిధుల మాయం వ్యవహారంలో మరో కీలక పరిణామం వెలుగులోకి వచ్చింది. సంఘం డబ్బులను వినియోగించిన వారిని కాపాడేందుకు కొందరు సభ్యులు, సంబంధిత సిబ్బంది కలిసి నిబంధనలకు విరుద్ధంగా తీర్మానం తయారు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంఘం పూర్తి స్థాయి సమావేశం నిర్వహించకుండా, హాజరుకాని సభ్యుల పేర్లతో సంతకాలను పోర్జరీ చేసి తీర్మానం రూపొందించినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా తీర్మానంలో తేదీలను కూడా మార్చి నమోదు చేయగా,ఈ వ్యవహారంలో గ్రామ సీవోఏ కీలక పాత్ర పోషించిందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తీర్మాణం స్వయంగా రాయించి, తేదీల్లో మార్పులు చేయించి అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని సమాచారం. మహిళా సంఘం నిధుల వినియోగంపై ఇప్పటికే అనుమానాలు వ్యక్తమవుతుండగా, ఇప్పుడు పోర్జరీ తీర్మానం అంశం వెలుగులోకి రావడం గ్రామం చర్చనీయంశంగా మారింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టే మండల అధికారులు కనీసం అటు కన్నెత్తి కూడా చూడాలేదు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

ఆరుతడి పంటలపై అవగాహన సదస్సు

రుద్రంగి ప్రభాత వార్త :

రాష్ట్రంలో మారుతున్న వాతావరణ పరిస్థితులు ఎల్‌నినో, నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని వ్యవసాయ మార్కెట్ కమిటి చెర్మెన్ చెలుకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో రైతులకు ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. రైతులు వర్షాభావ పరిస్థితుల దృశ్య ప్రభుత్వ నిర్దేశాల మేరకు రైతులు ప్రత్యామ్నాయ పంటలకు వెళ్లాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ నాయకులు ఎర్రం గంగనర్సయ్య, కట్కూరి దాసు, ద్యావాల రవి, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం

ఆగస్టు 1 నుంచి కమాన్‌పూర్ నూతన తహసీల్దార్ కార్యాలయం నుంచి సేవలు ప్రారంభించాలి

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు ప్రాథమిక నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఆసుపత్రి పనితీరు మెరుగుపడి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి

రామగిరి నూతన తాసిల్దార్ కార్యాలయం నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

రామగిరి ప్రభాతవార్త

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా, నాణ్యంగా అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ గుండారం ఎం.పీ.పీ.ఎస్. పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గుండారం ఎం.పీ.పీ.ఎస్. పాఠశాల లో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అదనపు బోధన అందించాలని, ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, వంటి ప్రాథమిక నైపుణ్యాలు పూర్తిస్థాయిలో అలవడేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ను పరిశీలించిన కలెక్టర్ బోధన, విద్యార్థుల హాజరు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం, మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి 2026 ఆగస్టు 1వ తేదీ నుంచి కొత్త భవనం నుంచే తహసీల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దశను కచ్చితత్వంతో అమలు చేయాలని ఆదేశించారు.పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములను పరిశీలించిన కలెక్టర్, భూ వివాదాల పరిష్కారం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ (ల్యాండ్ సర్వే).. ఆధ్వర్యంలో సమగ్ర భూ సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.కమాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ లేబర్ రూమ్, వ్యాక్సినేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పనితీరును మెరుగుపరడంతో పాటు ఓపీ సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య సూచికలను నిర్దేశిత ప్రమాణాల మేరకు అమలు చేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.స్టాప్ డయేరియా కార్యక్రమం ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్రమాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.రామగిరి మండలంలో నిర్మాణంలో ఉన్న నూతన తహసీల్దార్ కార్యాలయ భవనా నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే మేడిపల్లి గ్రామ శివారులో ప్రతిపాదిత ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, పారిశ్రామిక పార్కుకు సంబంధించిన ఫెన్సింగ్ పనులు, అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో కమాన్ పూర్ తహసీల్దార్ ముస్కుల వాసంతి,రామగిరి తాసిల్దార్ పర్ణంది సుమన్ ,ఎంపీడీఓ శైలజారాణి,ఈ ఈ పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లు వరలక్ష్మి ,జగదీశ్,రామగిరి , పన్నూరు సర్పంచ్ చిందం మహేష్, పెంచికల పేట్ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ తోపాటు తదితర అధికారులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం నిరంతరం తపన

పట్టణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకునిగా నలమాసు గుర్తింపు

రాష్ట్రస్థాయి ప్రజాపతినిధులతో సన్నిహిత సంబంధాలు

మంథని ప్రభాతవార్త:

ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి ఐక్యత కోసం నిరంతరం తపిస్తూ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ చేస్తున్న కృషి అభినందనీయం. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన నలమాస ప్రభాకర్ ఆర్యవైశ్య సంఘంరాష్ట్ర నాయకులుగా గుర్తింపు సాధించి మంథని పట్టణంలో ఆర్యవైశ్యుల కోసం అనేక అభివృద్ధి పనులు చేపట్టి రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అనేక పదవులను చేపట్టి వైశ్యుల కోసం వారి సంక్షేమం కోసం అనేక ప్రయత్నాలు చేశారు. 2002లో జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యదర్శిగా ఆర్య వైశ్యుల అభివృద్ధి కోసం తన ప్రస్థానం ప్రారంభించిన ప్రభాకర్ 2010 వరకు పనిచేసి 2010 నుండి 12 వరకు ఆర్యవైశ్య రాష్ట్ర యువజన సంఘం రాజకీయ కమిటీ ఉపాధ్యక్షుడిగా తరువాత మెంబర్షిప్ కమిటీ లో కీలక బాధ్యతలు నిర్వహించి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఆర్యవైశ్యుల ఐక్యత కోసం కృషి చేశారు. అనంతరం రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులుగా వివిధ విభాగాలకు బాధ్యులుగా పదవులను నిర్వహించారు. అదేవిధంగా రెండు పర్యాయాలు ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ లో సైతం బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలోనే 2024 లో ఆర్యవైశ్య సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ఆర్థికంగా వెనుకబడిన వారి కోసం ఈ బి సి రిజర్వేషన్, వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రభాకర్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ లో నిర్వహించిన వైశ్య శంఖారావాన్ని విజయవంతం చేయడంలో కీలక భూమిక పోషించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఆనాటి మంత్రి శ్రీధర్ బాబు సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలోని ఆర్యవైశ్యులందరినీ రాజ్యసభ సభ్యుడు గిరీష్ సంఘీ సమక్షంలో ఆ నాటి ఆర్థిక మంత్రి రోశయ్య ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా ప్రభాకర్ కృషి చేశారు. పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యుల అభ్యున్నతి కోసం తపించే నలమాసు ప్రభాకర్ ను తమ పార్టీలో చేర్చుకునే విధంగా వివిధ రాజకీయ పార్టీల వారు ప్రయత్నించినను అంకిత భావంతో కాంగ్రెస్ పార్టీ కోసం కట్టుబడి పనిచేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్ బాబు గెలుపు కోసం వైశ్యులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చారు. ఇటీవల జరిగిన మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం వైశ్యులందరినీ సమీకరించి కృషి చేశారు. ఆర్య వైశ్యుల అభివృద్ధి కోసం పనిచేస్తా జిల్లా అధ్యక్షులు నలమాసు ప్రభాకర్ పెద్దపల్లి జిల్లా పరిధిలోని ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం తాను నిరంతరం పనిచేస్తానని జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ తెలిపారు. జిల్లా అధ్యక్షుని గా ఎన్నికైన తర్వాత ఆర్యవైశ్యుల కోసం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరంతో పాటు మంథనిలో పెద్ద ఎత్తున హైదరాబాద్ యశోద ఆసుపత్రి వారిచే మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్యవైశ్యులు వైద్యం పరంగా ఇబ్బందులు పడకుండా కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందే పేద వైశ్యుల కోసం రాష్ట్ర నాయకత్వం ద్వారా అవసరమైన మేరకు తనవంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు. దివంగత స్పీకర్ శ్రీపాదరావు జయంతి, వర్ధంతిల సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పుట్టినరోజు సందర్భంగా పేదలకు కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తాను నిరంతరం ఆర్యవైశ్య సంక్షేమం కోసం కృషి చేయడానికి అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ విజయ రమణారావు సహకారంతో ఆర్యవైశ్య భవన నిర్మాణం కోసం త్వరలో భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని వైశ్యులందరి సహకారంతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.



మంథని వార్త



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలి

ఆర్జీ త్రీ, జియం మధుసూదన్

రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు "ఏక్ పెడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ వారి ఆదేశాల మేరకు మంగళవారం సింగరేణి వ్యాప్తంగా ఒక్కొక్క ఏరియాకు పదివేల మొక్కలు నాటే కార్యక్రమం "మాసివ్ ప్లాంటేషన్ డ్రైవ్" (మెగా ప్లాంటేషన్) నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా రామగుండం3



ఏరియాలోని ఓసిపి1, ఓసిపి2 ఉపరితల గనుల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓసిపి2 ఉపరితల గని ఆవరణలో జరిగిన కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ఎన్నో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టి, ఉద్యోగుల చేత లక్షలాది మొక్కలు నాటించడం, వాటిని సంరక్షించడం జరుగుతుందని, అంతేకాకుండా చెట్లను పెంచడం వలన కలిగే లాభాలను తెలియజేస్తూ, అవగాహన కల్పిస్తూ పరిసర గ్రామాల ప్రజలకు మొక్కలను పంపిణీ చేయించి, నాటించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వీలైనన్ని మొక్కలు నాటుతూ, నాటిస్తూ వాటిని సంరక్షిస్తూ, జీవన వైవిధ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్సోటు జియం యం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ ఏ. ఉదయ భాస్కర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, విభాగధిపతులు బి.టి.మురళీకృష్ణ, బి. సుదర్శనం, కె.ఐలయ్య, షబ్బీరుద్దీన్, ఆసిఫ్ యాసిన్, ఆర్. రాజేశ్వరి, మేఘన, భరత్ కుమార్ లతో పాటు ఇతర విభాగతిపతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలి

మంథని ప్రభాతవార్త:

జల్ సంచయ్ జన భాగీదారి (జెఎస్జెబి) 3.0 అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ సంచయ్ జన భాగీదారి 3.0 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ వంటి అంశాలు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భావితరాలకు నీటి భద్రతను అదించవచ్చని పేర్కొన్నారు. నీటి వనరుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శారద, టిపిఓ అశోక్ మెప్మా సీఓ బి. లావణ్య, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి





జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జిల్లాలో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకోవాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం అర్బన్,జూలై 21(ప్రభాతవార్త)

ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ, ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ, ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం 80 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 65 శాతం డిజిటలైజేషన్ జరిగిందని తెలిపారు. జిల్లాలో శాశ్వతంగా ఇతర ప్రాంతా లకు వెళ్లిన, మరణించిన ఓటర్ల సంఖ్య సుమారు 55 వేలు (5 శాతం) ఉండగా, వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటే జిల్లాలో సుమారు 85 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.

సోమవారం ఒక్కరోజే జిల్లాలో 20 వేల మంది ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేశామని, ఇదే వేగంతో పనులు కొనసాగిస్తే రానున్న ఐదు రోజుల్లో 90 శాతం డిజిటలైజేషన్ లక్ష్యాన్ని చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచించిన మేరకు ప్రతి బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ) లక్ష్యం మేరకు ఓటర్ల వివరాలను డిజిటలైజ్ చేసేలా కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ అధికారు లను ఆదేశించారు. ప్రతిరోజూ డిజిటలైజేషన్ పురోగతిని సమీక్షి స్తూ లక్ష్యాలను సాధించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 50 శాతం కంటే తక్కువ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి బీఎల్‌వోలకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ప్రతి ఓటరుకి అందించిన ఎన్యూమరేషన్ ఫారం నింపడంలో బీఎల్‌వోలు ప్రజలకు సహకరించా లని, ఎన్నికల సంఘం రూపొందించిన అవగా హన వీడియోలను విస్తృతంగా ప్రజలకు చేరవే యాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, ఎస్‌డీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, ఇతర ఎన్నికల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడమే లక్ష్యం

రీజనల్ మేనేజర్ పిజియన్ శర్మ

కొత్తగూడెం టౌన్, జూలై 21 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో సీఎఫ్ఎల్‌లు, సీఎస్‌పీలు కీలక పాత్ర పోషించాలని కొత్తగూడెం రీజనల్ మేనేజర్ పిజియన్ శర్మ అన్నారు. మంగళవారం సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటరసీ (సిఎఫ్ఎల్) ఆధ్వర్యంలో కొత్తగూడెం ఆర్బీఓ పరిధిలోని సీఎఫ్ఎల్ ప్రతినిధులు, సీఎస్‌పీలతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. అటల్ పెన్షన్ యోజన (ఏపివై), ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్బీవై), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబివై) వంటి సామాజిక భద్రత పథకాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే జన్ ధన్ ఖాతాల్లో పెండింగ్‌లో ఉన్న రీకేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త బ్యాంకు ఖాతాలు తెరవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎస్‌పీలకు సూచించారు. సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, ఎఫ్ఐ మేనేజర్ భాను పద్మశ్రీ, పే పాయింట్ జిల్లా మేనేజర్ బాదావత్ కిషోర్, సీఎఫ్ఎల్ కోఆర్డినేటర్ నాగేందర్‌తో పాటు సీఎస్‌పీ, సీఎఫ్ఎల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎక్కితే 100..... దిగితే 80

ఆర్టీసీ డ్రైవర్ ల చేతివాటం

మోసపోతున్న పల్లెటూరి ప్రజానీకం

అశ్వాపురం,ప్రభాతవార్త,జులై 21

ఆర్టీసీ డ్రైవర్ల చేతివాటంతో పల్లెటూరి ప్రజానీకం మోస పోతున్నారు. ఆర్టీసీ బస్సు లకు, లాంగ్ సర్వీసులకు డ్రైవర్లే కండక్టర్లుగా వ్యవహరిం చడంతో వారు ఇష్టారీతిన టికెట్లను కొడుతున్నారు. మంగళవారం ఉదయం TS 28Z 0124 లగ్జరీ బస్సు మణుగూరు డిపో నుంచి హైదరాబాద్ వెళుతుండగా మార్గమధ్యంలో ఒక ప్రయాణికుడు ఉదయం 10 15 గంటలకు మొండికుంట వద్ద నుండి కొత్తగూడెం వరకు ప్రయాణించగా అతనికి 100 రూపాయల టికెట్ ఇచ్చారు. అదే ప్రయాణికుడు తిరుగు ప్రయాణంలో కొత్తగూడెం నుండి మొండికుంట కు హైదరాబాదు నుండి మణుగూరు వచ్చే TS 28Z 0126 లగ్జరీ బస్సు లో ప్రయాణించగా దానిలో 80 రూపాయలు టికెట్ ఇచ్చారు.





మొండికుంటలో బస్సు ఎక్కి కొత్తగూడెం ప్రయాణించినప్పుడు వంద రూపాయల టికెట్టు, కొత్తగూడెం నుంచి మొండికుంట కు తిరుగు ప్రయాణంలో 80 రూపాయలు టికెట్ ఇవ్వడంతో ఆశ్చర్య పోవడం ప్రయాణికుడి వంతు అయింది.మొండికుంట లో మణుగూరు డిపో నుంచి బయలుదేరే ప్రతి బస్సు, ప్రతి సర్వీస్‌కు కూడా స్టాప్ ఉంటుంది. కానీ కొంతమంది డ్రైవర్లు మొండికుంట స్టేజి నుంచి ప్రయాణిస్తున్న ప్రయాణి కులకు ఈ స్టేజి నుంచి టికెట్ కొట్టకుండా అశ్వాపురం స్టేజి నుంచి టికెట్లు కొడుతున్నారు.వారు అలా చేయడం వల్ల ప్రయాణికులు అధిక చార్జులు చెల్లించవలసి వచ్చి మోసపోతున్నారు. ఇట్టి సంఘటనపై ఈ టికెట్ల వ్యవహారంపై సదరు ప్రయాణికుడు ఆధారాలతో ఆర్టీసీ ఉన్నతాధికా రులకు వినియోగదారుల ఫోరంనుసంప్రదించనున్నట్లు తెలిపాడు.

ఇల్లందు-బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత

డిఎస్పీ ఆదినారాయణ

నేటి ఉదయం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి

కొత్తగూడెం క్రైమ్, జూలై 21 ప్రభాతవార్త

జిల్లా కేంద్రం సమీపంలోని ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మతు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను మంగళవారం ఉదయం 8 గంటల నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు, ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా మరమత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని మరియు పోలీసు అధికారులను అభినందించారు.

రామవరం డిస్పెన్సరీలో డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేయాలి

జీఎం షాలెం రాజును కలిసిన ఎండి రజాక్

రుద్రంపూర్, జూలై 21 ప్రభాతవార్త



రామవరం డిస్పెన్సరీ నందు డాక్టర్ను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజును కలిసి వినతి పత్రం ఇచ్చిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, అనంతరం జి.యంతో మాట్లాడుతూ... డిస్పెన్సరీ నందు ప్రస్తుతం నర్సు ఒకరు మాత్రమే ఉన్నారని డాక్టర్ను, కొంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది, రామవరంలో రిటైర్డ్ కార్మికులు, ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న కార్మికులు, డిఎల్ఆర్ కార్మికులు, ఎక్కువ ఉన్నందున, డాక్టర్ సేవలు ఉద్యోగులకు అత్యవసరమని, రిటైర్డ్ అయిన ఉద్యోగులు బీపీ, షుగర్, టాబ్లెట్ తెచ్చుకోవాలంటే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లాల్సి వస్తుంది, ఆటో చార్జీలు ఎక్కువ అవుతున్నవి, డాక్టర్, సిబ్బందిని ఏర్పాటు చేస్తే కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ కి వెళ్లకుండా రామవరం డిస్పెన్సరీలోనే చూయించుకునే అవకాశం ఉంటుందని అదే విధంగా ఉద్యోగులు కూడా డ్యూటీ ఆబ్సెంట్ చేసుకోకుండా ట్రీట్మెంట్ చేసుకోవచ్చని, ముఖ్యంగా బీపీ షుగర్ టాబ్లెట్ల తోపాటు కుటుంబ సభ్యులకు కూడా ట్రీట్మెంట్ చేయించుకునే అవకాశం కల్పించిన వారవుతారని తమరికి ఐఎన్టియుసి యూనియన్ ద్వారా తెలియజేయడం జరిగింది. జిఎం సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని తెలియజేయడం జరిగింది.

మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేయాలి: ఎఐటీయూసీ

కొత్తగూడెం, జూలై 21 ప్రభాతవార్త

సింగరేణిలో ఈ నెల 17, 18 తేదీల్లో నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలపై పునఃసమీక్ష చేపట్టి అనారోగ్య కార్మికులకు న్యాయం చేయాలని ఎఐటీయూసీ డిమాండ్ చేసింది. రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపు మేరకు మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, విభాగాల్లో వినతిపత్రాలు సమర్పించారు.

సుమారు 2 వేల మంది కార్మికులు మెడికల్ బోర్డు కోసం ఎదురుచూస్తుండగా కేవలం 120 మందికే బోర్డు నిర్వహించడం, వారిలో 24 మందిని మాత్రమే ఇన్వాలిడేషన్‌కు అర్హులుగా ప్రకటిం చడం అన్యాయమని నాయకులు పేర్కొన్నారు. అర్హులైన కార్మికులందరికీ మరోసారి కార్పొరేట్ మెడికల్ బోర్డు నిర్వహించి న్యాయం చేయాలని, వారి వారసులకు ఉద్యోగాలు కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు.

సఫాయి అప్నా... భీమారీ భగావో
పోస్టర్ ఆవిష్కరించిన మేయర్, కమీషనర్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

వర్షాకాలం సీజనల్, అంటువ్యాధుల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సఫాయి అప్నా... భీమారీ భగావో ప్రత్యేక కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, పారిశుధ్య, ఎన్విరాన్మెంటల్ అధికారులతో కలిసి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభం చేసి నగర వ్యాప్తంగా రోజువారీ పారిశుధ్య పనులను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. నగర ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల భాగస్వామ్యం తో నగరంలోని జీవిపి పాయింట్లు, మార్కెట్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఇతర పబ్లిక్ ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి గుంటలను తొలగించి, చెత్తా చెదారం లేకుండా నగర పరిసరాలను పరిశుభ్రం చేయనున్నట్లు తెలిపారు. నగరంలోని డ్రైనేజీల్లో స్టిల్టును తొలగించి, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్లు, ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ లో భాగంగా నగరంలోని పాఠశాలలు, కళాశాలలు, వెల్ఫేర్ గ్రూపులు, హోటల్లు రెస్టారెంట్ల అసోసియేషన్లు, మార్కెట్ల అసోసియేషన్ల సభ్యులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి నగర పరిశుభ్రత, సోర్స్ లెవల్ సెగ్రిగేషన్, హండ్ వాషింగ్, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాల పై దిశా నిర్దేశం చేస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 31 వరకు నగర వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను విస్తృతంగా నిర్వహిస్తూ, నగర పరిశుభ్రత పై అవగాహన పరచడం జరుగుతుందని తెలిపారు. కెపాసిటి బిల్డింగ్!! వెల్ఫేర్ ఆఫ్ సానిటేషన్ లో బాగంగా కార్మికులకు పారిశుధ్య నిర్వహణ, తడి పొడి చెత్త వేరు చేయడం, డోర్ టూ డోర్ చెత్త సేకరణ, సెగ్రిగేషన్, పిపిఈ కిట్ల వినియోగం పై పూర్తి స్థాయి అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని స్లమ్ ఏరియాల పై ప్రత్యేక దృష్టి పెట్టి సంబంధిత వాడల్లో 100 !! శాతం డోర్ టూ డోర్ చెత్త సేకరణ, ప్రతి రోజు మెరుగైన పారిశుధ్య నిర్వహణ పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నగరంలో మరుగు దొడ్ల నిర్వాహణ సక్రమంగా చేపట్టడంతో పాటు పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్ల పరిశుభ్రంగా ఉంచి, మరమ్మతులు చేపడుతామని తెలిపారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, సంబంధిత ఉద్యోగులు సహకారంతో ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడంలో నగర ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యుల సహకారంతో నగర వ్యాప్తంగా జూలై 31 వరకు చేపట్టబోయే ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆదనపు కమీషనర్లు ఆయాజ్, సువార్త, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహర్, డీఈ లచ్చిరెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ దుర్గా ప్రసాద్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు స్వామీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు....
సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలి...
కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించేందుకు రవాణా, పోలీస్, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ రహదారులపై రోడ్డు భద్రత ప్రమా దాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీసు, రవాణా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు సమన్వయంతో రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. "జిల్లా రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్" ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం "రైట్ ఆఫ్ వే" మార్గం వెంబడి కొత్తగా ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు అనుమతించరాదని, మున్సిపల్, ట్రేడ్ లైసెన్స్ వంటివి "రైట్ ఆఫ్ వే" వెలుపల ఏర్పాటు చేయకుండా చూడాలని, ఎలాంటి కొత్త అనుమతులూ ఇవ్వరాదని పేర్కొన్నారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు పరిశీలించేందుకు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రోన్ ద్వారా నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు భద్రత చర్యలకు అవసరమైన నిధులు కేటాయిస్తామన్నారు. జాతీయ రహదారుల వెంట గట్టి నిఘా, పెట్రోలింగ్, అక్రమ పార్కింగ్ వంటి అంశాలను పర్యవేక్షించాలని పోలీస్, రవాణా, నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పెట్రోలింగ్ కోసం పోలీస్ రవాణా శాఖ సిబ్బందితో కూడిన ప్రత్యేక హైవే నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు. స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు, సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు వంటివి పరిశీలించాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్, స్పీడ్ ఎన్ ఫోర్స్ మెంట్ కెమెరాలు, మెట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక సంకేతాలు వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు.భారీ వాహన డ్రైవర్లకు విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ వైద్య సహాయం కోసం సమీప ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని తెలిపారు. ఈ సౌకర్యాలను పరిశీలించాలని, లేని చోట్ల అవసరమైన చర్యలు తీసుకుని నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని పేర్కొన్నారు.



నర్సరీలలో పూల, పండ్ల మొక్కల కొరత
డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని నర్సరీల నిర్వహణ తీరుపై బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సునీల్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని డ్యామ్ పరిసరాల్లో ఉన్న మున్సిపల్ నర్సరీలను సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ఆరు సంవత్సరాల క్రితం పట్టణ ప్రకృతి వనాల ఏర్పాటులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నర్సరీలు ప్రస్తుతం పూర్తిగా నిరక్ష్యానికి గురవుతున్నాయన్నారు. గతంలో ఎంతో అద్భుతంగా, పచ్చదనంతో కళకళలాడిన నర్సరీలలో ప్రస్తుతం సరైన నిర్వహణ లేక వెలవెలబోతున్నాయని అన్నారు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో, రాబోయే మాసంలో పట్టణ ప్రజలకు ప్రతి ఇంటికి కనీసం మూడు పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేయాల్సి ఉందని అయితే ప్రజలకు అందించాల్సిన మొక్కల పెంపకంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు, నర్సరీల్లో మొక్కల కొరత స్పష్టంగా కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొక్కల పెంపకం, పంపిణీ కోసం ఎటువంటి ముందస్తు సన్నాహాలు చేయకపోవడంపై అక్కడి సిబ్బందిని ఆయన నేరుగా ప్రశ్నించారు. మున్సిపల్ ఉన్నతాధికారులతో మాట్లాడి నర్సరీలలో ఉన్న లోటుపాట్లను వెంటనే సరిదిద్దాలని, గత వైభవాన్ని తీసుకురావాలని ఆదేశించారు. త్వరలోనే మున్సిపల్ అధికారులతో కలిసి నర్సరీల నిర్వహణపై కార్పొరేషన్ స్థాయిలో మేయర్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. పచ్చదనం పెంపొందించే కార్యక్రమంలో ఇకపై ఎలాంటి అలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.



నేరాల కట్టడికి సిసి నిఘా ముఖ్యం
-- కరీంనగర్ సిపి గౌస్ ఆలం
-- విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, హెల్మెట్లు పంపిణీ
-- కొత్త పీఎస్ నిర్మాణానికి సిపి గ్రీన్ సిగ్నల్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

నేరాల కట్టడికి సిసి నిఘా ముఖ్యం అని, ఒక్క సిసి కెమెరా 10 మంది పోలీసులతో సమానమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఇల్లందకుంట మండలంలో విస్తృతంగా పర్యటించి, ప్రజా భద్రత, పర్యావరణ పరిరక్షణ, విద్యార్థులలో అవగాహన, పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అనేక కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా మొదట ఇల్లందకుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరా నిఘా వ్యవస్థను సిపి ప్రారంభించారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సిపి విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలనుద్దేశించి



సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ... పోలీస్, ప్రజల మధ్య సత్సంబంధాలు, సమన్వయం ఉంటేనే నేరాలను పూర్తిగా అణచివేయడం సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లో నేరాల నియంత్రణకు, ప్రజల భద్రతకు, కేసుల దర్యాప్తులో సిసి కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి గ్రామంలోనూ ప్రజల భాగస్వామ్యంతో వీటిని మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. నేటి ఆధునిక కాలంలో సాంకేతికతను జోడించి నేరాలను అణచివేయడంలో సిసి కెమెరాలు మూడో కన్నులా పనిచేస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడంలో ఇవి ఎంతో దోహదపడతాయని పేర్కొంటూ... ప్రతి గ్రామం, ప్రతి కూడలిలోనూ ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటును మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, నేటి తరాలు నాటే మొక్కలే రేపటి తరాలకు జీవనాధారమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పచ్చదనం లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్థకమవుతుందని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని స్పష్టం చేశారు. నేటి తరాలు నాటే మొక్కలే రేపటి తరాలకు ప్రాణాధారమైన ఆక్సిజన్‌ను, స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తాయని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు లేదా ప్రత్యేక వేడుకల సందర్భంగా విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు భద్రతపై కూడా అవగాహన కలిగి ఉండాలని సూచిస్తూ, అత్యవసర పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లు ముద్రించిన ఎగ్జామ్ ప్యాడ్లను విద్యార్థులకు అందజేశారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించే లక్ష్యంతో స్థానిక ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, హెల్మెట్ ధరించడం ప్రాణ రక్షణకు అత్యంత అవసరమని హితవు పలికారు. గ్రామాల్లో మాదకద్రవ్యాలు, జూదం, సైబర్ మోసాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు ఏవైనా జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. తదుపరి ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిర్వహించిన సిపి కిట్ ఇన్‌స్పెక్షన్, పెండింగ్ ఫైళ్లు, రికార్డులు, కేసుల దర్యాప్తు తీరును సమగ్రంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల పరిష్కారంలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇల్లందకుంటలో ప్రతిపాదిత నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి, త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. అనంతరం జమ్మికుంట రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు, పెండింగ్ ఫైళ్లను సమీక్షించారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో హుజూరాబాద్ ఏసిపి మాధవి, హుజూరాబాద్ రూరల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ ఇన్‌స్పెక్టర్ వెంకట్, ఇల్లందకుంట ఎస్ఐ ఎం. క్రాంతి కుమార్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

